# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

ఆదివారం 30, జూన్ 2024 | 16 పేజీలు


## ధరణిలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

16 పేజీలో



జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్




*మహబూబాబాద్, ప్రభాతవార్త*

జిల్లాలో ధరణిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ శాఖ సిసిఎల్ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం హైద్రాబాద్ నుండి రెవెన్యూ శాఖ సిసిఎల్ఏ ఇంచార్జ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మండలాల, గ్రామాల వారిగా పెండింగ్‌లో ఉన్న ధరణి ధరకాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి

2 లో..



# హైదరాబాద్‌కు ధీటుగా ఓరుగల్లును అభివృద్ధి చేస్తాం

- నగరాన్ని హెరిటేజ్ సిటీగా తీర్చిదిద్దుతాం
- ఇన్నర్ ఔటర్ రింగ్ రోడ్డు భూసేకరణ పూర్తి చేయాలి
- అండర్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలి
- ప్రతి 20 రోజులకు ఒకసారి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించాలి
- డంపింగ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలి
- మెగా టెక్స్‌టైల్ పార్కు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని పరిశీలించిన సీఎం
- మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణం కోసం భూసేకరణ చేపట్టండి
- కాళోజీ కళాక్షేత్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలి
- నిమ్స్‌లాగా ఎంజిఎంను అభివృద్ధి పరుస్థాం
- వరంగల్ నగర అభివృద్ధికి రూ.615 కోట్లు అవసరమని అంచనా వేశాం
- మహిళా సంఘాలను మరింత భలోపేతం చేస్తాం
- హన్మకొండ కలెక్టరేట్‌లో అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో సీఎం రేవంత్ ఆదేశం
- వరంగల్, హన్మకొండలో సీఎం బిజీ బీజీ

*ప్రభాతవార్తప్రతినిధి-హన్మకొండ:*

తెలంగాణ రాష్ట్ర రాజదాని హైదరాబాద్‌తో సమానంగా చారిత్రాత్మకమైన ఓరుగల్లు నగరాన్ని అభివృద్ధి చేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఓరుగల్లు అభివృద్ధిపై ప్రత్యేక ఫోకస్ పెట్టాలని, అభివృద్ధితో పాటు,ప్రజా సంక్షేమంపై సుపరిపాలన అందించే విధంగా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం ఓరుగల్లు పర్యటనకు వచ్చిన సందర్భంగా మొదటగా వరంగల్ జిల్లా సంగెం గీసుగొండ మండలాల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పరిశ్రమను సీఎం రేవంత్‌రెడ్డి సందర్శించారు. అందులోని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి పరిశ్రమల పురోగాభివృద్ధిపై అధికారులతో చర్చించారు. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెగా టెక్స్‌టైల్ పార్కులో చెట్లను నాటారు. అనంతరం వరంగల్ రంగంపేటలో నిర్వహిస్తున్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని సందర్శించి పనులను పరిశీలించారు.


**ఓరుగల్లు సమగ్రాభివృద్ధిపై హన్మకొండ కలెక్టరేట్‌లో ఉన్నతాధికారులతో జరిగిన సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్ ఔటర్ ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాల కోసం భూ సేకరణ చేయాలని మామునూరు ఏయిర్‌పోర్టును పునరుద్దరించడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేయాలని ప్రతి 20 రోజులకు ఒకసారి ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి**



ఆధ్వర్యంలో అధికారులు, మంత్రులు, ప్రజాప్రతినిధులు సమీక్ష నిర్వహించి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. వరంగల్ నగరాభివృద్ధిపై 8 అంశాలపై లోతుగా సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి హన్మకొండ బాలసముద్రంలో నత్తనడకగా కొనసాగుతున్న కాళోజి

## ఆశలు రేకెత్తిస్తున్న రుణమాఫీ

9 పేజీలో




- ఏకకాలంలో రూ.2 లక్షలు బ్యాంకు రుణాలు రద్దు
- డిఫాల్ట్ పేరుతో కొత్తరుణాలుకు రెన్యూవల్‌కు కొర్రీలు

*పరకాల-ప్రభాతవార్త:*

ఆగస్టు 15లోపు రుణమాఫీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేయడంతో రైతుల్లో ఆశలు చిగు రిస్తున్నాయి. డిసెంబర్ 9నాటికి తీసుకున్న అప్పుల్లో రూ. 2లక్షలు మాఫీ చేస్తామని చెప్ప డంతో రైతుల్లో సంతోషం వ్యక్త మవు తుంది. ఒక్కో గ్రామంలో దాదాపు




# హైదరాబాద్‌కు ధీటుగా ఓరుగల్లును అభివృద్ధి చేస్తాం

మొదటి పేజీ తరువాత



కళాక్షేత్రం పనులు త్వరితగతిన పూర్తి చేయాలని వరంగల్ అభివృద్ధిపై అధికారులకు దిశా నిర్దేశం చేశారు. మొదట ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణంపై హన్మకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ రెండు ఫేసుల్లో 13 కిలోల మీటర్ల వరకు చేపట్టనున్న రింగ్ రోడ్డు నిర్మాణానికి సత్వరమే భూసేకరణ చేపట్టాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఆ తర్వాతనే నిర్మాణ పనులు చేపట్టాలని సూచించారు. వరంగల్ నుంచి ఇతర జిల్లాలకు రవాణా సౌకర్యం మెరుగు పడేలా జాతీయ రహదారుల కనెక్టివిటీ పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారీ వర్షాలు కురిసినప్పుడు ఓరుగల్లు నగరం నీట మునుగుతుందని ఇందుకోసం శాశ్వత పరిష్కారం చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అండర్ డ్రైనేజి నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టాలని నాలా ఆక్రమణపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. నాలాల్లో పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని హైదరాబాద్ నగరంలో చేపడుతున్న కొత్త పద్దతులను వరంగల్‌లో ప్రయోగించాలని సీఎం పేర్కొన్నారు. అక్కడ వరదలు వచ్చినప్పుడు ఏం చర్యలు తీసుకుంటున్నారో అధికారులు సిద్దంగా ఉండాలని సూచించారు. వెంటనే నాలాలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని నగరంలో భూకబ్జాలకు తావు లేకుండా చూడాలని రెవిన్యూ పోలీసు అధికారులకు ఆదేశించారు. అండర్‌గ్రౌండ్ నిర్మాణంపై సమగ్ర ప్రణాళిక తయారు చేయాలని నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ వ్యయం అదనంగా ఎందుకు పెంచాల్సి వచ్చిందని అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. ఈపీసీ పద్దతిన పనులు చేపడుతున్న అలా పెంచే వీలు లేదని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనకు వెంటనే ప్రత్యేక రిపోర్టు తయారు చేసి ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. వరంగల్ మాస్టర్ అభివృద్ధికి సమగ్రమైన మాస్టర్ ప్లాన్ 2050 సంవత్సరం వరకు డిజైన్ చేయాలని అధికారులకు సూచించారు. సమగ్ర వివరాలతో కూడిన డిజైన్‌ను రూపొందించాలని సీఎం ఆదేశించారు. వరంగల్‌లో ఉన్న ఆసుపత్రిని హైదరాబాద్‌లో ఉన్న నీలోఫర్ ఆసుపత్రిలాగా చేసేందుకు చర్యలు తీసుకుంటామని సీఎం వెల్లడించారు. సెప్టెంబర్ 9లోగా కాళోజి కళాక్షేత్రం పనులు పూర్తి చేయాలని నిర్లక్ష్యం వహిస్తే అధికారులపై చర్యలు ఉంటాయని సీఎం రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. అత్యవసర సమయంలో ఆపరేషన్లు ఇతర వైద్య సేవలకు నీమ్స్‌లో అందిస్తున్నట్లుగా ఎంజిఎం ఎన్‌ఓసి ఇచ్చే అంశంపై పరిశీలన జరుపుతామని సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. ఎమర్జెన్సీ సమయంలో సర్జరీలు, వైద్య సేవలందిస్తున్న డాక్టర్లు, సిబ్బందికి తగిన పారితోషికం అందిస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారు. స్వశక్తి మహిళా సంఘాలను మరింత బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని సీఎం వెల్లడించారు. స్కూల్ విద్యార్థుల యూనిఫామ్‌లో సంబంధించిన పెండింగ్ బిల్లులు ఉంటే వెంటనే చెల్లించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని ఆదేశించారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రభుత్వ శాఖలకు యూనిఫామ్‌లు కుట్టించే బాధ్యతను మహిళా సంఘాలకు అప్పగించే అవకాశం ఉందని ఈ విషయంపై మంత్రులతో, ఉన్నతాధికారులతో చర్చించి నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. ఇందిరా మహాశక్తి క్యాంటిన్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. త్వరలో వరంగల్ అభివృద్ధిపై జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి సమగ్రంగా సమావేశం నిర్మాహిస్తామని తెలిపారు. ఇందులో సమగ్ర వివరాలతో ప్రణాళిక రూపొందించాలని అధికారులను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ప్రస్తుతం ఓరుగల్లు నగరాభివృద్ధి కోసం 6015 కోట్ల నిధులు అవసరమని ప్రాథమికంగా గుర్తించామని ముఖ్యమంత్రి తెలిపారు. అనంతరం స్వశక్తి మహిళలకు 518కోట్ల 71లక్షల 20వేల చెక్కును ముఖ్యమంత్రి అందించారు. అనంతరం హన్మకొండ హంటర్ రోడ్డులోని మెడికోవో స్కూల్ ఆసుపత్రిని ప్రారంభించారు.



**-వరంల్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టిపెడుతాం....**

**-సీఎం సూచనలను తీసుకుంటాం**

**-జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి...**



వరంగల్ నగర అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెడతామని జిల్లా ఇంచార్జి మంత్రి శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. త్వరలో ప్రజాప్రతినిధి అధికారులతో కలిసి వరంగల్ సమగ్ర అభివృద్ధిపై సమావేశం నిర్వహిస్తామని తెలిపారు. శనివారం సాయంత్రం హనుమకొండ కలెక్టరేట్ వరంగల్, నగర అభివృద్ధి కార్యక్రమాలపై నిర్వహించిన సమావేశంలో మంత్రి మాట్లాడారు రింగ్ రోడ్డు భూసేకరణ అంశం వేగవంతంగా జరిగేలా అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ వ్యాయం అంచనాల పెంపుపై సమగ్రంగా చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. ఎందుకు అంచనాలు పెంచాల్సి వచ్చిందనే అంశంపై కులంకుషంగా చర్చించి అధికారుల నుంచి రిపోర్టు తీసుకుంటామని పేర్కొన్నారు. నాలాల అక్రమణ, అండర్ గ్రౌండ్ డ్రౌనేజీ నిర్మాణం తదితర అంశాలపై లోతుగా అధ్యాయనం చేస్తామని వెల్లడించారు. సూపర్ స్పెషాలిటీ పనులు మరింత వేగవంతంగా చేపట్టేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వెంటనే వైద్య సేవలు ప్రజలకు అందుబాటుకు తెచ్చేలా కృషి చేయాలని సూచించారు. త్వరలో నిర్వహించే సమయంలో అన్ని చర్చించి సమస్యల పరిష్కారానికి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

**-సీఎం ఆదేశాలను పాటిస్తాం...**

-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి....

వరంగల్ నగర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేసిన సూచనలను పాటిస్తామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ.శాంతికుమారి పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో నిర్వహించిన ప్రతి అంశాన్ని చిత్తశుద్దితో అమలు చేసేందుకు ముందుకు సాగుతామని తెలిపారు. వరంగల్ నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని దానిపై సమగ్ర సర్వే నిర్వహిస్తామని చెప్పారు. అదేవిధంగా సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను వేగవంతం చేస్తామని తెలిపారు. అంచనాల పెంపుపై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ముఖ్యమంత్రి ఆదేశాల ప్రకారం మామునూరు ఎయిర్పోర్టు నిర్మాణానికి అవసరమైన భూసేకరణ పనులను త్వరగా చేపడతామని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో చర్చించిన అన్ని అంశాలను పరిష్కరించే దిశగా ముందుకు సాగుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ, హైసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర పర్యావరణ, అటవీ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ శాఖ మాత్యులు ధనసరి అనసూయ(సీతక్క), వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా, రాష్ట్ర బీసీ సంక్షేమ, రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ రామచంద్రునాయక్, ముఖ్యమంత్రి సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, గ్రేటర్ వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు కడియం కావ్య, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, బండ ప్రకాష్, శాసన సభ్యులు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్‌రెడ్డి, రేవూరి ప్రకాష్‌రెడ్డి, కేఆర్ నాగరాజు, భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని మామిడాల, తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ కమీషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరి దాన కిషోర్, రాష్ట్ర టూరిజం కల్చర్ యూత్ అడ్వాన్మెంట్ ప్రిన్సిపాల్ సెక్రటరి వాణిప్రసాద్, రాష్ట్ర వైద్య శాఖ కుటుంబ సంక్షేమ శాఖ సెక్రటరి క్రిస్టియానో జెడ్ చోంగ్తో, ఇందన శాఖ సెక్రటరీ రోనాల్డ్‌రోస్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్యశారదా, వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్‌జా, రోడ్ల భవనాల శాఖ స్పెషల్ సెక్రటరీ శ్రీమతి హరిచందన, సర్ప్ సీఈవో దివ్య, రాష్ట్ర హౌంగింగ్ శాఖ స్పెషల్ సెక్రటరీ వీపీ గౌతమ్, రోడ్ల భవనాల శాఖ జాయింట్ సెక్రటరీ హరీష్, సమాచార పౌర సంబంధాల శాఖ దేవాదాయ శాఖ కమిషనర్ హన్మంతరావు, ఎన్పీడీసీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్రెడ్డి, హన్మకొండ డిస్ట్రిక్ ఫారెస్ట్ ఆఫీసర్ బి.లావణ్య, హనుమకొండ అడీషనల్ కలెక్టర్ రాధికగుప్తా, వివిధ శాఖల రాష్ట్ర ఉన్నతా స్థాయి అధికారులకు, అదనపు కలెక్టర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.













# ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని సీతానాగారం గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలలో శనివారం అయోధ్యాపురం పిహెచ్‌సి వారి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమైన క్రమంలో సీజనల్ వ్యాధులకు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించేందుకు, విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకునేందుకు ఈ వైద్య శిబిరం నిర్వహించారు. ఆశ్రమ పాఠశాలలో మొత్తం 401 మంది విద్యార్థులు ఉండగా అందులో స్వల్ప అస్వస్థతతో బాధపడుతున్న 51 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు వైద్యాధికారిణి యమున తెలిపారు. ఇందులో జ్వరంతో బాధపడుతున్నట్లు గుర్తించిన నలుగురు విద్యార్థుల నుండి రక్త నమూనాలు సేకరించినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా శిబిర నిర్వహణ అనంతరం ఆశ్రమ పాఠశాల ప్రాంగణాన్ని, వంట గదులను వైద్యాధికారి, సిబ్బంది పరిశీలించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించే విధంగా చూడాలని ప్రిన్సిపాల్ పోరిక గంగునాయక్‌ను కోరారు. ఈ వైద్యశిబిరంలో హెచ్ఇఒ లోక్యా, సూపర్‌వైజర్లు గణేష్, హేమలత, హెచ్ఎలు సర్దార్‌బాబు, లాలు, ఎఎన్ఎం ప్రమీల, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## వైద్యం కోసం మాజీ సర్పంచ్ దంపతుల సాయం

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని చక్రతండాకు చెందిన బానోతు యాకుబ్ కుమారుడు దీక్షిత్ పుట్టకతోనే తలసేమియా వ్యాధితో బాధపడుతుండగా అతని వైద్యం కోసం తమవంతు సాయంగా ఆ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ దంపతులు బానోతు మంగ, బాలాజీనాయక్‌లు రూ.10వేలు అందజేసారు. నిరుపేద కుటుంబానికి చెందిన యాకుబ్ తన కుమారుడి వైద్యం కోసం తాహతుకు మించి డబ్బులు ఖర్చుపుతుండటంతో వీరు తమవంతు సాయమందించారు. ఈమేరకు బాలుడు చికిత్స పొందుతున్న ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రైవేటు ఆసుపత్రికి శనివారం వెళ్లిన సర్పంచ్ దంపతులు ఆ కుటుంబాన్ని పరామర్శించి డబ్బులు అందజేసారు

## సీఎంని కలిసిన డీజీపీ, సీపీ

వరంగల్,ప్రభాతవార్త:



శనివారం వరంగల్ పర్యటనలో భాగంగా గీసుగొండలోని కాకతీయ మెగా టెక్స్ టైల్స్ పార్క్‌కు హెలికాప్టర్‌లో చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పోలీస్ డీజీపీ రవిగుపతన, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా మర్యాదపూర్వకంగా కలుసుకొని మొక్కను అందజేశారు.

## లారీ ఢీకొని వ్యక్తి మృతి

తొర్రూరు,జూన్ 29,ప్రభాతవార్త

పట్టణ కేంద్రంలో లారీ ఢీకొని వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం చోటు చేసుకుంది.కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం వరంగల్,ఖమ్మం రహదారి పై తొర్రూరు బస్టాండ్ సమీపంలో రోడ్డు క్రాస్ చేస్తున్న క్రమంలో నెల్లికుదురు మండలం నైనాల గ్రామానికి చెందిన నంగునూరు నాగన్న (62) ను (ఎపి37టిసి9549) నెంబరు గల లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టడంతో తీవ్రగాయాలు కాగా చికిత్స నిమిత్తం వరంగల్‌కు తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిపారు.

## విద్యార్థి నాయకుల అరెస్ట్

వరంగల్,ప్రభాతవార్త:



వరంగల్ జిల్లాలో శనివారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా విద్యార్థి నాయకులు అక్రమంగా అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్‌లో తరలించారు. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు మాట్లాడుతూ.. నిరుద్యోగులకు 2 లక్షల ఉద్యోగాల నోటిఫికేషన్ విడుదల చేయాలని, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, గ్రూప్ 2, రెండు వేల ఉద్యోగాలు, గ్రూప్ 3, మూడు ఉద్యోగాలకు సంఖ్యను పెంచాలని, నిరుద్యోగులకు ఇచ్చిన 25వేలతో మెగా డీఎస్సీ విడుదల చేయాలని, 46 రద్దు చేయాలని గతంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన సీఎం రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా పాలనలో అక్రమంగా అరెస్టులు ఏంటని ప్రశ్నించారు. అరెస్టు చేసిన విద్యార్థి నాయకులను కేయూ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్ట్ అయిన వారు బైరపాక ప్రశాంత్, మాచర్ల శరత్ చంద్ర, సంగని సూర్య కిరణ్, కంజర్ల మనోజ్, అరూరి రంజిత్, జెట్టి రాజేందర్, గండ్రకోట రాకేష్ యాదవ్, గొల్లపల్లి వీరస్వామి, పబోజ్జు శ్రీకాంత్ చారి, నరేందర్, శ్రవణ్, స్నేహిత్, కళ్యాణ్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ హాస్పటల్‌ను ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటి

వరంగల్,ప్రభాతవార్త:

ప్రభుత్వ హాస్పటల్‌ను అభివృద్ధి చేయాల్సింది పోయి కార్పొరేట్ హాస్పిటల్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించడంలో ఆంతర్యం ఏమిటని డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి తిరుపతి ప్రశ్నించారు. హనుమకొండ కుమార్ పల్లిలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో యూత్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ హాస్పటల్లో వైద్య వ్యాపారాన్ని పెంచి పోషించే విధంగా ముఖ్యమంత్రి స్థాయిలో హాస్పటల్లో ప్రారంభించడం అంటే ప్రభుత్వ వైద్యశాలలను విస్మరించినట్లు అవుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ హాస్పటల్‌ను ప్రోత్సహించి కార్పొరేట్ హాస్పిటల్లో వైద్య వ్యాపారం పట్ల దృష్టి పెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఒర్సు చిరంజీవి, జిల్లా కమిటీ సభ్యులు మాటూరి సతీష్, నాయకులు అనిల్, రవితేజ, రాజేందర్, సంతోష్ పాల్గొన్నారు.






## వైస్ ఎంపిపికి పితృ వియోగం పరామర్శించిన కవిత, శంకర్‌నాయక్

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త



మండలంలోని గాజులగట్టు గ్రామానికి చెందిన మండల వైస్ ఎంపిపి ఆరె వీరన్న తండ్రి కొమురయ్య ఈనెల 28న మృతి చెందగా పలువురు రాజకీయ నాయకులు, బంధుమిత్రులు ఆయనను పరామర్శించారు. ఇందులో భాగంగా మానుకోట మాజీ ఎంపి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌లు శనివారం వేరువేరుగా గాజులగట్టు గ్రామాన్ని సందర్శించి వైస్‌ఎంపిపి వీరన్నను అతని తల్లిని పరామర్శించారు. కొమురయ్య చిత్రపటం వద్ద పూలు చల్లి నివాళులర్పించారు. వీరి వెంట పర్కాల శ్రీనివాస్‌రెడ్డి, ముత్యం వెంకన్న, మహబూబ్‌పాషా, బోడ కిషన్, ఐలయ్య, సంపత్‌రావు, వెంకన్న, సోము, సుధాకర్‌రావు, కటార్‌సింగ్, భీముడు, మోహన్, యుగంధర్, నూకల సురేందర్, రహీం, ఎదునూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సిబ్బంది అప్రమత్తంగా పనులు చేయాలి

గూడూరు, జూన్ 29, ప్రభాతవార్త



ఈ వర్షాకాలం సీజన్‌లో విద్యుత్ లైన్ల మరమ్మతుల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా పనులు చేయాలని ట్రాన్స్‌కో డివిజనల్ ఇంజనీయర్ విజయ్‌కుమార్ కోరారు. గూడూరులో శనివారం మండలంలోని రెండు సెక్షన్ల పరిధిలో గల విద్యుత్ సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సీజన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయాలు ఏర్పడకుండా 33 కెవి, 11 కెవి లైన్ల నిర్వహణ పనులు చేపట్టాలన్నారు. ఒరిగిన విద్యుత్ స్థంభాలను, లూజ్ లైన్స్‌ను సరిచేయాలని, ప్రజలు స్వంతంగా విద్యుత్ మరమ్మతులు చేపట్టకుండా వారికి తగిన అవగాహన కలిగించాలని కోరారు. వర్షాకాలంలో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఇప్పటి వరకు మండలంలో 142 ఒరిగిన విద్యుత్‌స్థంభాలను సరి చేసినప్పటికీ 200 మేర లూజ్‌లైన్స్ సరిచేయాల్సి ఉందని, ఆ దిశగా పనులు చేపట్టాలని కోరారు. సమావేశానంతరం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కొనసాగుతున్న ఒరిగిన విద్యుత్ స్థంభాలను సరి చేసే పనులను డిఇఇ పర్యవేక్షించారు. సమీక్షా సమావేశంలో ఎడిఇ కవిత, ఎఇలు ప్రణీత్‌కుమార్, అమ్ములు పాల్గొన్నారు.

### తుర్కలసాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం

గుండాల ప్రభాతవార్త:

మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో పౌర హక్కుల దినోత్సవం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ఐ శ్రీనివాస్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో పౌర హక్కుల దినోత్సవం నిర్వహించి, ప్రతి పౌరునికి అన్ని రకాల హక్కులను వాడుకునే విధంగా రాజ్యాంగం కల్పించిన హక్కులను ప్రతి ఒక్కరికి అందే విధంగా కృషి చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు.

## ప్రజలతో మమేకం అయితేనే ఉద్యమంలో గుర్తింపు: ఎంపిపి

*చెన్నారావుపేట, జూన్ 29, ప్రభాతవార్త*



కేవలం తమ కార్యాలయానికే పరిమితం కాకుండా ప్రజలతో మమేకమై సమర్ధవంతంగా పనిచేసినప్పుడే ప్రభుత్వం ఉద్యోగులకు తగిన గుర్తింపు లభిస్తుందని ఎంపిపి బాదావత్ విజేందర్ అన్నారు. చెన్నారావుపేట ఎంపిడివో గోవిందరావు పదవీ విరమణ కార్యక్రమానికి జడ్పిడిప్యూటి సీఈవో పవన్‌కుమార్, ఆఫీస్ సూపరిండెంట్ ఉదయ్‌భాస్కర్‌లు ఈ కార్యక్రమానికి అతిథులుగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీలు, పదవీవిరమణ తప్పదన్నారు. తమపై ఉంచిన బాధ్యతలను గుర్తించి పనిచేసే వారికే మనుగడ ఉంటుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ప్రభుత్వ ఉద్యోగులు మర్గాదర్శకులుగా ఉంటారన్నారు. అలాంటి వారి సేవలను ఎప్పటికి మరిచిపోలేమన్నారు. కాగా పదవీవిరమణ సందర్భంగా స్థానిక మండల పరిషత్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామి సిబ్బంది, ప్రజాప్రతినిధులు పదవీ విరమణ పొందుతున్న ఎంపిడివో దంపతులు గోవిందరావు, నిర్మళలను శాలువాలతో సన్మానించారు. అనంతరం ఎంపిడివో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పత్తినాయక్, సూపరిండెంట్ దయాకర్, సిబ్బంది నరేందర్, ఏపీవో అరుణతో పాటు కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అంఖిత భావంతో పనిచేసిన వారిని ఎప్పుడు మరువరు

*దుగ్గొండి,జూన్ 29, ప్రభాతవార్త*



అంఖిత భావంతో పనిచేసిన వారిని ప్రజలు ఎప్పుడు మదిలో ఉంచుకుంటారని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ మండల నోడల్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. మండలంలోని తిమ్మంపేట హైస్కూల్‌లో ప్రధానోపాధ్యాయుడు పెంచాల స్వామి-నిర్మళ పదవి విరమణ వీడ్కోల సమావేశం శనివారం జరిగింది. ముందుగా శాలువాలు మెమొంటోలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి చాలా గొప్పదన్నారు. అనునిత్యం విద్యార్థులకు సేవలందించిన వారిని ఎప్పుడు మదిలో ఉంచుకుంటారన్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేవిధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. సర్కార్ పాఠశాలలో చదువుకుంటే నాణ్యమైన విద్య మధ్యాహ్నభోజనం, పాఠ్యపుస్తకాలు, ఉపకార వేతనం, రవాణా సౌకర్యం ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మోడెం మల్లేషం, ప్రధానోపాధ్యాయులు ఎలుగొండ రామస్వామి, జ్యోతి లక్ష్మి, భద్రమ్మ, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు ప్రకాష్, ఉపాధ్యాయులు రాజు, మొగిళి, అహ్మద్, ఐలయ్య, ఈదుల వీరస్వామి, మన్నెం బాబు, వెంకటేశ్వర్లు, సుధాకర్‌రెడ్డి, రవికిరణ్, శ్రీనివాస్, నర్సింహచారి, రాజేందర్, లక్ష్మణ్, కనుకయ్య, చంద్రమొగిళి, రఘు, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నీట్ లీకేజిపై సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

*బయ్యారం,జూన్29,ప్రభాతవార్త*

నీట్ లీకేజిపై సుప్రింకోర్టు జడ్జితో విచారణ చేపట్టాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో నీట్ ప్రశ్నపత్రాల లీకేజిపై నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎంబిబిఎస్, ఇతర వైద్య కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన నీట్ యూజి ఎంట్రెన్స్‌లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు కేంద్రప్రభుత్వం పూర్తి బాధ్యత వహించి దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. నీట్ పరీక్ష ఫలితాల్లో 67మందికి మొదటి ర్యాంకు ఎలా సాధ్యమైందని ప్రశ్నించారు. ఒకే సెంటర్‌లో పరీక్ష వ్రాసిన 8మంది విద్యార్థులకు 720మార్కులు రావడాన్ని చూస్తే బిజెపి హయాంలో పేపర్ లీకేజి వ్యవహారం ఏ స్థాయిలో జరిగిందో స్పష్టంగా కళ్లకు కట్టినట్టుగా కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా నీట్ పరీక్ష లీకేజికి బాధ్యత వహిస్తూ నీట్ చైర్మన్ ప్రదీప్‌కుమార్‌జోషి రాజీనామా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అరవింద్, జైపాల్, ప్రకాష్, రాజు, మహేందర్, సంతోష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో స్వచ్ఛభారత్ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :*



సుబేదారిలోని యూనివర్సిటీ మహిళా కళాశాలలో పర్యావరణ అవగాహన, స్థిరత్వాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో క్లీన్ అండ్ గ్రీన్ ప్రోగ్రాంను నిర్వహించింది. ఈ కార్యక్రమం కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ మధుశ్రీ సంక్షిప్త ప్రసంగంతో కార్యక్రమం ప్రారంభమైంది. సమాజం భవిష్యత్ తరాల శ్రేయస్సు కోసం పరిశుభ్రమైన పచ్చటి వాతావరణాన్ని నిర్వహించడం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆపీసర్ డాక్టర్ కె.కవిత మాట్లాడారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కె.భాగ్యలక్ష్మీ, డాక్టర్ లలితకుమారి, అన్నపూర్ణ, డాక్టర్ జోష్న, డాక్టర్ ఎ.రవీందర్, డాక్టర్ రామ్మోహన్, డాక్టర్ రాజేందర్, బోధనేతర సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభ్యుదయ రైతుల ఆత్మీయ కలయిక

*హన్మకొండ, జూన్ 28 ప్రభాతవార్త :*



వరంగల్ ల్యాండ్‌మార్క్ హోటల్‌లో మన గ్రోమోర్ ఆధ్వర్యంలో శనివారం అభ్యుదయ రైతుల ఆత్మీయ కలయిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మన గ్రోమోర్ సేల్స్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి వివిధ రైతుసోదరులు కుటుంబ సమేతంగా హాజరయ్యారు. ఈసందర్భంగా రైతుసోదరులకు అందిస్తున్న సేవల గురించి మనగ్రోమోర్ సేల్స్ ఏజీఎం శ్రీనివాస్‌రెడ్డి తెలియచేశారు. అనంతరం మన గ్రోమోర్‌నుంచి వచ్చిన కొత్త ప్రొడక్ట్ "మెటా"ను రైతుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా కంపెనీ జోనల్ మార్కెటింగ్ మేనేజర్ రాజేష్ ప్రొడక్ట్ యొక్క ఉపయోగాలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లా నుంచి రైతులు, కంపెనీ ఏరియా సేల్స్ మేనేజర్లు, మార్కెటింగ్ మేనేజర్‌లు, రిటైల్‌స్టోర్ మేనేజర్‌లు తదితరులు పాల్గొన్నారు.

## తులారం ప్రాజెక్టు ఆయకట్టు రైతుల్లో ఆనందం

*బయ్యారం,జూన్29,ప్రభాతవార్త*

మండలంలోని గౌరారం గ్రామపంచాయతీ పరిధిలోని వినోభనగర్‌లో బిఎన్‌గుప్తా (తులారం)ప్రాజెక్టు ఆయకట్టు గ్రామాలైన వినోభనగర్, గౌరారం, బాలాజిపేట రైతులు గత నెల రోజుల క్రితం బయ్యారం పాక్స్ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, మాజి వైస్ ఎంపిపి వేల్పుల శ్రీనివాస్‌లు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలసి ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభం అవుతున్నందున తులారం ప్రాజెక్టు కాలువ గుండా నీరు రైతుల పొలాలకు వచ్చే పరిస్థితి లేదని ఈ ప్రాజెక్టు కింద సాయికుంట, వరదయ్య కుంట కింది ఆయకట్టు గుండా రైతుల పొలాలకు నీళ్లు వచ్చే పరిస్థితి లేదని పూర్తిగా పూడికతో నిండి ఉన్నాయని తక్షణమే కాలువలో



ఉన్న పూడికను తీయించి ఆయకట్టు రైతులకు నీళ్లు ఇచ్చి రైతులకు సహకరించాలని కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే సంబందిత అధికారులతో మాట్లాడి జెసిబిల సహాయంతో కాలువలో పూడికతీత పనులు ప్రారంభించాలని ఆదేశించడంతో పనులు ప్రారంభించారు. గత 15సంవత్సరాలుగా కాలువలో పేరుకపోయిన పూడికను తీయడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.




కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం

## రైతు భరోసా పై ప్రజాభిప్రాయం సభను విజయవంతం చేయాలి

**-పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞన్ రావు**

*రేగొండ, జూన్ 29, ప్రభాతవార్త*



సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించే రైతు భరోసా పై ప్రజాభిప్రాయం సభను విజయవంతం చేయాలని పిఎసిఎస్ చైర్మన్ నడిపల్లి విజ్ఞన్ రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో రైతుబంధు పథకం అమలుపై రైతుల దగ్గర నుండి అభిప్రాయాలు సూచనలు తీసుకుంటామని అన్నారు. సోమవారం మధ్యాన్నం రెండు గంటలకు నిర్వహించే ఈ సమావేశానికి రేగొండ గోరుకొత్తపల్లి మండలాలలోని రైతులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. పిఎసిఎస్ డైరెక్టర్లు, అధికారులు విధిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## రైతు బంధుపై సర్వసభ్య సమావేశం

**-పిఎసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కుమార్ యాదవ్**

*భూపాలపల్లి రూరల్, జూన్ 29, ప్రభాతవార్త*



రైతు బంధు విధి విధానాలపై ప్రత్యేక సర్వసభ్య సమావేశం జూలై 1వ తేదిన మధ్యాహ్నం రెండున్నర గంటలకు రైతుబంధు విధివిధానాలపై జంగేడు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు జంగేడు పిఎసిఎస్ అధ్యక్షులు మేకల సంపత్ కుమార్ యాదవ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సంఘం పాలకవర్గ సభ్యులు మరియు సంఘ సభ్యులు రైతులు సకాలంలో హాజరై రైతుబంధు పథకం పై సలహాలు సూచనలు ఇవ్వవలసిందిగా చైర్మన్ కోరారు.

## ముగిసిన శిక్షణ తరగతులు

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*



అంగన్ వాడీ టీచర్లకు మండలంలోని రామచంద్రాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన శిక్షణ శిబిరం శనివారంతో ముగిసింది. సూపర్ వైజర్ లు సుజాత, రాజేశ్వరి, సరోజలు శిక్షణ శిబిరంలో పాల్గొని ప్రీ ఎడ్యుకేషన్ విధానం, మానసిక, శారీరక పెరుగుదల, నైపుణ్య వికాసాభివృద్ధి పలు అంశాల పట్ల శిక్షణ ఇచ్చారు. శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని, లక్ష్యాలు సాధించాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో చిట్యాల, టేకుమట్ల,మండలాల అంగన్ వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## 2న పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం

*కాటారం, జూన్ 29, ప్రభాతవార్త*

ఈ నెల 2న ఉదయం 11:00 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గారెపల్లి (కె) ఆధ్వర్యంలో చైర్మన్ తోటపల్లి ప్రశాంత్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని సీఈవో ఎడ్ల సతీష్ శనివారం ప్రకటనలో తెలిపారు. కావున సంబంధిత డైరెక్టర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు అందరూ సకాలంలో హాజరు కావాలని వారు కోరారు.

## నిర్మాణాత్మక ప్రజా పోరాటాలు చేపట్టాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ప్రజలు తమ దైనందిన జీవితంలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి పార్టీ కార్యకర్తలు అండగా నిలిచి నిర్మాణాతమ్మక ప్రజా ఉద్యమాలను చేపట్టాలని ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి పిలుపునిచ్చారు. శనివారం ఎంసిపిఐ(యు) శిక్షణ తరగతులు వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ అధ్యఓతన వరంగల్లోని ఓంకార్ భవన్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు ఓట్లు సీట్లు అధికారమే లక్ష్యం కాకుండా ప్రజా సమస్యల పరిష్కారమే ద్యేయంగా అనునిత్యం శ్రమజీవులకు అండగా ఉండి ఎక్కడికక్కడ ప్రజా పోరాటాలను చేపట్టాలని అందుకోసం పార్టీ సభ్యులను శాఖలను స్థానిక కమిటీలను కదలికలు పెంచాలని కోరారు. ఏనాటికైనా ప్రజల సమస్యల శాశ్వత పరిష్కారం కేవలం మార్క్సిజంతోనే సాధ్యమని ఇది చరిత్ర చెప్పిన సత్యమని ఆ దిశలో కార్మిక కర్షక ఐక్యత నెలకొల్పుతూ బూర్జువా భూస్వామ్య పెట్టుబడిదారి పాలకుల నిజస్వరూపాలను బట్టబయలు చేస్తూ ప్రజల్ని చైతన్యవంతం చేయాల్సిన గురుతరమైన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రోజు రోజుకి పెరిగిపోతున్న కుల, మత, ఆర్థిక సాంస్కృతిక అంతరాలను వాటిని పెంచి పోషిస్తున్న మతోన్మాద పెట్టుబడిదారీ పాలకులను ఎండగడుతూ పార్టీ సభ్యులు శాఖల్లో కమిటీల్లో మరింత చైతన్యాన్ని పెంపొందించాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన ఎన్నికల హామీలను అమలు అయ్యేంత వరకు నిరంతరం ప్రజా ఆందోళనలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వరంగల్ హనుమకొండ జిల్లా కార్యదర్శులు పెద్దారపు రమేష్, ఎన్‌రెడ్డి, హంసారెడ్డి, ఉమ్మడి జిల్లా నాయకులు గోనె కుమారస్వామి, కుసుంబ బాబురావు, నాగెల్లి కొమురయ్య, నీల రవీందర్, కర్ర రాజిరెడ్డి, వంగల రాగసుధ, మాస్ సావిత్రి, కన్నం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజుబకాయిలను చెల్లించాలి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్సుమెంట్ నిధులు విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి బాషబోయిన సంతోష్, పలువురు నాయకులు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డికి శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 7వేల కోట్ల రూపాయల పైచిలుకు స్కాలర్షిప్స్, ఫీజురియంబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని నిధులు ఇవ్వకపోవడం ద్వారా, గత మూడు సంవత్సరాలుగా 2021-22 విద్యాసంవత్సరంలో సగం బకాయిలు 2023-24 మొత్తం బకాయిలు విడుదల కావాల్సి ఉందన్నారు. దీని వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యాలు ఇవ్వడం లేదు. ఉన్నత చదువులకు, ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందని, కావున ఇట్టి విషయంలో జిల్లాకు అభివృద్ధి శంకుస్థాపనకు వస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు, విద్యాశాఖ మాత్యులు రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కుక్కల కుమార్, జిల్లా సమితి సభ్యులు కుంటి పవన్, మాలోతు శ్రీనివాస్, శివ నక్కల హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## నాయినేని సంపత్ రావును పరామర్శించిన నేతలు

*పరకాల, జూన్ 29, ప్రభాతవార్త*

తండ్రి మృతితో విషాదంలో ఉన్న ఎన్ఎస్ఆర్ సంస్థ చైర్మన్ నాయినేని సంపత్ రావును పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ,మాజీ జెడ్పి చైర్మన్ సాంబారి సమ్మరావు పరామర్శించారు. శనివారం ఆత్మకూర్ మండలం గూడెప్పాడులోని ఇంటికి వెళ్లిన కాంగ్రెస్ నేతలు తండ్రి రామారావు చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్దాంజలి ఘటించారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. వరంగల్ బిల్డర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎర్రబెల్లి తిరుపతి రెడ్డి, పరకాల మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటేరు సారయ్య, పసుల లావణ్య రమేష్, బండి రాణి సదానందం పాల్గొన్నారు.

## రైతు రుణమాఫీ చారిత్రాత్మక ఘట్టం

**-తెలంగాణ రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ**

**-బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్**

*పరకాల,జూన్ 29, ప్రభాతవార్త*



తెలంగాణలో వ్యవసాయాన్ని పండగ చేయాలన్నదే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమనీ బ్లాక్ కాంగ్రెస్ మజీ అధ్యక్షుడు మహమ్మద్ రజాక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రైతులకు ఒకే దఫాలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో జరిగిన మంత్రివర్గ సమావేశంలో డిసెంబర్ 2018 నుండి 9 డిసెంబర్ 2023 మధ్య 5 యేండ్ల కాలంలో రైతులు తీసుకున్న రుణాలను మాఫీ చేయాలని కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ రైతుల పక్షాన కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.దాదాపు రైతు రుణమాఫీ కోసం 31 వేల కోట్లు తెలంగాణ రైతాంగానికి చేస్తున్నట్లు ఈ హామీని ఆగస్టు 15లోపు అమలు చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారన్నారు.కాంగ్రెస్ అంటేనే రైతుల కోసం నిరంతరం కృషి చేసే పార్టీ అని ఎంత కష్టమైన రైతులకు ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పడం ఎంతో సంతోషకరమని అన్నారు.ఈ ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.

## పదవివిరమణ పొందిన పంచాయతీ కార్యదర్శికి సన్మానం

*పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త*



గత 35 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పంచాయతీ కార్యదర్శిగా 15 సంవత్సరాల పాటు పర్వతగిరి మండలంలోని బూరుగమల్ల గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన జూకంటి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శిని మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, ఎంపిపి, జెడ్పిటిసి కోఆప్షన్ ఎంపిటిసిలు రాజు, మహేంద్ర, ఏపీవో, ఎంపివో, ఎంపిడోలు ఘనంగా సన్మానించి వీడ్కోలు తెలిపారు.

## జర్నలిస్టు కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు

*పర్వతగిరి, జూన్ 29, ప్రభాతవార్త*

మండల కేంద్రానికి చెందిన ఆదాబ్ హైదరాబాద్ జర్నలిస్టు కొల్లూరి నాగరాజు కుమారుడు కొల్లూరి రేవంత్‌కుమార్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో నీమ్స్‌లో చికిత్స పొందుతూ మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొంపెల్లి దేవేందర్‌రావు, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కందికట్ల అనిల్, పర్వతగిరి, మండల సీనియర్ నాయకులు ఆడెపు కుమారస్వామి, వంగాల రవీందర్, నోముల రమేష్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.






## న్యూ ప్రీస్కూల్‌పై అంగన్వాడీ టీచర్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం పూర్తి

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో న్యూ ప్రీస్కూల్(కరికులం)పైన అంగన్వాడీ టీచర్లకు మూడు రోజులపాటు శిక్షణ కార్యక్రమం ఎల్కతుర్తి టీచర్లకు శనివారం ముగిసిందని భీమదేవరపల్లి ప్రాజెక్టు అధికారి స్వరూప తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. న్యూ ప్రీ స్కూల్‌కు సంబంధించిన పాఠ్యపుస్తకాలపైనా అంగన్వాడీ టీచర్లకు శిక్షణతో పాటు పిల్లలపై అవగాహన కార్యక్రమం, విద్య విధానంపై ఆటపాటలతో విద్యను అవలబించడం, పిల్లలపై మెలుకువలు, ఎత్తు పెరుగుదల మొదలగు వాటితో పాటు కమ్యూనిటీలో ఉండే విధానంపై బ్రెయిన్ డెవలప్మెంట్ జీరో నుండి ఎనిమిది సంవత్సరాలలోపు పిల్లల్లో చురుకు విధానం వివిధ అంశాలపై మూడు రోజుల పాటు శిక్షణ ఏర్పాటు చేసి శనివారం పూర్తి అయిందని సిడిపిఓ తెలిపారు. కార్యక్రమాలపై అంగన్వాడీ టీచర్లకు(ఎన్ఈపీ) నేషనల్ ఎడ్యుకేషన్ 20 20 ఫౌండేషన్ యొక్క ప్రాముఖ్యత గురించి ఈ కార్యక్రమంలో వివరించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ స్వరూప, సూపర్వైజర్స్ శిరీష, సుశీల, పద్మ, సుజాత, వీరితో పాటు అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన బాధితుడు

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*

ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎడ్ల తిరుపతి రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి సంబంధించిన 2016, 2017కు సంబంధించిన జీపీ పర్మిషన్ టాక్స్ రిసిప్ట్ బ్యాంక్ పాస్ బుక్కు ఇంటి ఒరిజినల్ డాక్యుమెంట్లు టు విలర్‌లో ఉండగా ఎక్కడో పోయినాయని, నా భార్య పేరు అయినా ఎడ్ల తిరుమల భరతన తిరుపతి రెడ్డి. సంబంధించినవి శనివారం రోజున స్థానిక హోటల్ దగ్గర టిఫిన్ చేస్తున్న క్రమంలో మళ్లీ వచ్చి చూసేసరికి సంబంధించిన పేపర్స్ లేవని ఆయన తెలిపారు. డాక్యుమెంట్లు తెచ్చి ఇచ్చిన వారికి పారితోషకం కూడా ఇస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వివరాల కోసం 8688820776 ఫోన్ చేయవచ్చని, ఇట్టి విషయంపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు కూడా చేశామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## బీజేపీ ప్రభుత్వంపై మండిపడ్డ జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్

*ప్రభాతవార్త ఎల్కతుర్తి:*



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో జడ్పీ చైర్మన్ మారేపల్లి సుధీర్ కుమార్ హాజరై మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని, ప్రభుత్వంతో ఒరిగింది ఏమీ లేదని, గత పది సంవత్సరాల నుండి తెలంగాణ ప్రజలు అల్లాడుతుంటే నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సరికాదని అన్నారు. అయోధ్యలో బాలరాముని గర్భ గుడిలోని నీళ్ల చేరడం అసమర్ధత పాలనని, ఉద్యోగాల కోసం యువతను పక్కదానికి పట్టి లీకేజీల పేరుతో కేంద్ర ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యప్రకమంలో మండల పార్టీ అధ్యక్షులు పిట్టల మహేందర్, గొల్లె మహేందర్, ఎంపీపీ మేకల స్వప్న, వైసీపీ తంగడ నగేష్, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీపతి రవీందర్ గౌడ్, శేషగిరి, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాలలపై డీఈఓ ఫోకస్

### పాఠశాలలు నిబంధనలు ఉల్లంఘించరాదు
### పాఠశాలల కరస్పాండెంట్‌ల సమావేశంలో
### ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలు ఉల్లంఘించరాదని ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని అన్నారు. ములుగు విద్యా వనరుల కేంద్రంలో మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్ అధ్యక్షతన మండలంలోని ప్రైవేటు పాఠశాలల కరస్పాండెంట్ లతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన డీఈఓ జి. పాణిని మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలను నిబంధనల మేరకు జీవో నెంబర్ 1 మరియు 91 అనుసరించి నిర్వహించాలని తెలిపారు. స్కూల్ బస్సులు ఫిట్‌నెస్ ఉన్నవి మాత్రమే నడిపించాలని, పాఠశాల రికగ్నిషన్ కాపీ, ఫీజుల వివరాలు, ఉపాధ్యాయుల అర్హతలు పాఠశాల నోటీస్ బోర్డులో ప్రదర్శించాలని ఆయన సూచించారు. ప్రైవేటు పాఠశాలల నేమ్ బోర్డులో రికగ్నిషన్ కాపీలో ఉన్న పేరు మినహా ఈ టెక్నో, ఐఐటి, ఇంటర్నేషనల్, డీజీ, ఒలంపియాడ్, సిబిఎస్ఈ లాంటి పదాలు ప్రదర్శించకూడదని తెలిపారు. పాఠశాల ఆవరణలో పాఠ్య పుస్తకాలు, నోట్ పుస్తకాలు, యూనిఫాంలు, అమ్మకూడదని డీఈఓ పేర్కొన్నారు. నిబంధనలను అతిక్రమించినట్లయితే శాఖాపరమైన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. అధికారులు తరచూ పాఠశాలలను సందర్శించి నిబంధనల మేరకు నడుస్తున్నాయా లేదా అని పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో మండల విద్యాశాఖ అధికారి సామల శ్రీనివాస్, ములుగు మండలంలోని ప్రైవేటు స్కూల్స్ యాజమాన్య పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, కరస్పాండెంట్‌లు పాల్గొన్నారు.

# పత్తిపల్లి పాఠశాలలో జాతీయ గణాంకాల దినోత్సవం



### ఫాదర్ ఆఫ్ ఇండియన్ స్టాటిస్టిక్స్ మహాలనోబిస్
### ఇంచార్జీ ప్రధానోధ్యాయులు అంగోతు రాజు
### గణిత పాఠశాల ఉపాధ్యాయులు సుతారి మురళీధర్

**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ప్రొఫెసర్ ప్రశాంత చంద్ర మహాలనోబిస్ జన్మదినం జూన్ 29 ని పురస్కరించుకొని భారత ప్రభుత్వం ప్రతి ఏటా నిర్వహించే జాతీయ గణాంకాల దినోత్సవాన్ని ములుగు మండలంలోని పత్తిపల్లి జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడు సుతారి మురళీధర్ నేతృత్వంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. భారత దేశ గణాంకాల పితామహుడిగా పిలువబడే పిసి మహా లనోబిస్ యొక్క చిత్రపటం జీవిత విశేషాలు గణాంక శాస్త్రానికి అతడు అందించిన సేవలు స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ స్థాపన గణాంకాల సామార్థ్యాలను బలోపేతం చేయడానికి డేటా అక్షరాస్యతను ప్రోత్సహించడానికి అతడు చూపిన చొరవను వివరంగా తెలియపరిచే పోస్టర్‌ను పాఠశాలలోని శ్రీనివాస రామానుజన్ గణిత క్లబ్ గైడ్ టీచర్ మురళీధర్ రూపొందించగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు అంగోతు రాజు ఆవిష్కరించి విద్యార్థులకు అందజేశారు. అనంతరం విద్యార్థులకు వారు తమ ప్రసంగాలలో ఫాదర్ ఆఫ్ ఇండియన్ స్టాటిస్టిక్స్ పిసి మహాలనోబిస్ జాతికి అందిచిన సేవలను వివరించారు. ముఖ్యంగా సామాజిక ఆర్థిక ప్రణాళికల్లో వాస్తవ ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో గణాంక సాధనాలు, సాంకేతికతను ఉపయోగించడాన్ని ప్రోత్సాహం అందించి లక్ష్యం చేరురోవడానికి చేసిన అవిరళ కృషిని గుర్తు చేసుకున్నారు. చివరగా విద్యార్థులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా మహాలనోబిస్ కనుగొన్న డి స్క్వేర్ మార్గాన్ని ఐఎస్ఐ శాంపిల్ సర్వేకు పంటల విస్తీర్ణత వినియోగదారుల వ్యయం అలవాట్లు ప్రజాభిప్రాయం సేకరణ వంటి కీలక అంశాల్లో గణాంక శాస్త్రం యొక్క ప్రాముఖ్యతను ఉపాధ్యాయుడు మురళీధర్ విద్యార్థులకు వివరించాడు. ఈ కార్యక్రమంలో ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు అంగోతు రాజు, ఉపాధ్యాయులు ఎస్. మురళీధర్, వి. శ్రీనివాస్, ఎన్. రజిత, కె. శివరాం, ఎస్. నరసింహ చారి, పి. రవి, స్వామి, శ్రీనివాస్, రజనీకాంత్, వెంకటయ్య పలువురు విద్యాభిమానులు పాల్గొని విజయవంతం చేశారు.

# జగదీశన్నకు జడ్పీ చైర్మన్ నాగజ్యోతి ములుగు

### బిఆర్ఎస్ అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు నివాళులు
### జగదీశన్న స్పూర్తితో కార్యకర్తలు ముందుకు సాగాలి
### జడ్పీ చైర్మన్ నాగజ్యోతి, జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ బాబు



**ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :** ములుగు జిల్లా మల్లంపల్లి గ్రామంలో కీ.శే కుసుమ జగదీశన్న ప్రథమ వర్ధంతికి ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజోతి, బిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబులు హాజరయ్యారు. మొదట ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. జగదీశన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు తెలంగాణ ఉద్యమంలో కేసిఆర్‌కు కుడి భుజంగా ఉండి తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఎంతో కీలకంగా వ్యవహరించాని అన్నారు. ఆయన సేవలను గుర్తించిన కేసిఆర్ జగదీశన్నను ములుగు జడ్పీ చైర్మన్‌గా, బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గం ఇంచార్జీగా బాధ్యతలు అప్పగించారని తెలిపారు. జడ్పీ చైర్మన్‌గా విధులు నిర్వర్తిస్తూనే బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేశారని, ములుగు జిల్లాలో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. అలాంటి నిస్వార్థ రాజకీయ నాయకుడు, ప్రజా సేవకుడు అకాల మృత్యువాత పడటం ములుగు ప్రజలకు తీరని లోటని, అలాగే బిఆర్ఎస్ పార్టీకి తీవ్ర నష్టం జరిగిందని వారు ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో ములుగు జడ్పీ కో ఆప్షన్ సభ్యురాలు వలీయాబి, వెంకటాపురం జడ్పీటీసీ పాయం రమణ, బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు లింగాల రమణా రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు విజయ్, మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, బిఆర్ఎస్ యువజన జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, జాగృతి జిల్లా నాయకులు అంతటి రాము, ములుగు మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్, బిఆర్ఎస్ అనుబంధ బిసి సెల్ జిల్లా అధ్యక్షులు సురేందర్, మంగపేట మండల బిఆర్ఎస్ నాయకులు కుడుముల లక్ష్మీ నారాయణ, జిల్లా సీనియర్ నాయకులు తుమ్మ మల్లారెడ్డి, వత్స శ్రీధర్ వర్మ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజు యాదవ్, పార్టీ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## మండల అభివృద్ధి కై నిధులు కెటాయించండి

### మండల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు

**ప్రభాతవార్త కన్నాయిగూడెం** ఏజెన్సి కన్నాయిగూడెం మండల అభివృద్ధికి ప్రత్యేక నిధులు కెటాయించాలని జిల్లా కలెక్టర్ దివాకర కు మండల సమస్యలను తెలియజేసినా మండల కాంగ్రెస్‌పార్టీ ఇంచార్జి జాడి రాంబాబు. అలాగే మండలం వెనకబడిన ప్రాంతమని మండల అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు కెటాయించి రోడ్, పాఠశాలలు, సైడ్ డ్రైనేజిలు. ప్రాథమిక అరోగ్య కేంద్రం, ప్రభుత్వ కార్యలయాలకు కావాలసిన అభివృద్ధి నిధులు కేటాయించి మండలాన్ని అభివృద్ధి చెయ్యాలని కలెక్టర్‌కు విన్నవించారు. దీనిపై కలెక్టర్ సానుకులంగా స్పందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలకిసాన్ సెల్ అధ్యక్ష్యులు తాటి రాజబాబు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## విధి నిర్వహణలో సత్యనారాయణ సేవలు ఎనలేనివి

### పీఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి



**ఏటూర్‌నాగారం, జూన్ 29, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆకులవారి ఘన్‌పూర్ ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేస్తున్న దేవులపల్లి సత్యనారాయణ విధి నిర్వహనలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని పీఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అన్నారు. శని వారం ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనానికి శ్రీపాల్‌రెడ్డి మరియు జిల్లా విద్యాశాఖ అధికారి జి. పాణిని మరియు మండల విద్యాశాఖ అధికారి సురేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ దేవులపల్లి సత్య నారాయణ జీవితం ఎందరో ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులకు ఆదర్శనీయమని కొనియాడారు. వ్యక్తి తన కోసం తాను జీవిస్తే తనతోనే మిగిలిపోతారని, ప్రజల కోసం జీవిస్తే ప్రజల్లో నిలిచిపోతారని అందుకు తార్కానం సత్యనారాయణ అని కొనియాడారు. మారుమూల గ్రామంలో మంచి విద్యా వేత్తగా జన్మించి ఉన్నత శిఖరాలను అదిరోహించి తన కుటుంబాన్ని, పాఠశాలలను , తాను ప్రాతినిధ్యం వహిస్తున్న జిల్లా శాఖలను ఎంతో సమర్ధవంతంగా నడిపించిన గొప్ప వ్యక్తి సత్యనారాయణ అని కొనియాడారు. వారి సేవలు పీఆర్‌టియు టిఎస్ సంఘం ఎన్నడూ మరిచి పోదని తన సలహాలు, సూచనలు ఇప్పటికీ తీసుకుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేము యాకూబ్ రెడ్డి, ములుగు జిల్లా అధ్యక్షులు కాసర్ల రమేష్, భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు రేగూర్ శుభాకర్‌రెడ్డి, రాష్ట్ర బాధ్యులు చెరుకుల ధర్మయ్య,జయదేవ్, మల్లారెడ్డి, సాంబశివరావు, మల్లయ్య, సత్యం, లైయిమ్, నాగేశ్వరరావు, శ్రీరంగం, వెంకటేశ్వరరెడ్డి, మల్లయ్య, అంజయ్య, నర్సింహారావు, సూర్యనారాయణ, సమ్మయ్య, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మీ గణపతి ఆలయంలో వార్షికోత్సవం

### సాయంత్రం గ్రామంలో పల్లకి సేవ



**మంగపేట జూన్29, ప్రభాతవార్త** మంగపేట మండలంలోని కమలాపురం గ్రామంలోని శ్రీషిర్డీ సాయిబాబా ఆలయ ఆవరణలో ఉన్న శ్రీలక్ష్మీ గణపతి సహిత అష్టలక్ష్మీ అమ్మవారి దేవాలయంలో శనివారం 10వ వార్షికోత్సవాన్ని ఆలయ కమిటీ, గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో మహిళలు కోలాటాలు, నృత్యాలతో పల్లకి సేవలో పాల్గొన్నారు.

కమలాపురంలోని అష్టలక్ష్మీ అమ్మవారి ఆలయంలో 10వ వార్షికోత్సవం పూజా కార్యక్రమాలను పూజారులు చుండూరు రామసుబ్బారావు శర్మ, ఈశ్వర్‌ఆనంద్ శర్మ, ఘనంగా నిర్వహించారు. శనివారం ఉదయం 7గంటలకు మహాగణపతి పూజ, 8గంటలకు పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన, ఋత్వి కరణం, అభిషేకం, అష్టోత్తర శతనామార్చన, కుంకుమార్చన, గ్రామ అభివృద్ధికి లక్ష్మీ గణపతి హోమం, నవగ్రహ హోమం తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం మధ్యాహ్నం భక్తుల సహాకారంతో అన్న ప్రసాధ వితరణ కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అదే విధంగా గ్రామంలో అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను కోలాటం బృంధం ఆధ్వర్యంలో భక్తి పాటలతో నృత్యాలు చేసుకుంటూ పల్లకి సేవలో పాల్గొన్నారు.

# జగదీశన్న మరణం ములుగు ప్రజలకు తీరని లోటు

**మన మధ్య లేకపోవడం బాధాకరం**
**ఆయన ఆశయ సాధనకు కృషిచేద్దాం**
**నిస్వార్థ రాజకీయ నాయకుడు జగదీశన్న**
**జిల్లా ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర**
**ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు**
**రైస్ మిల్లర్ల అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్**

*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*



కీ.శే జగదీశన్న మరణం ములుగు ప్రజలకు తీరని లోటని ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవ అధ్యక్షులు, కార్ ఓనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు, ములుగు జిల్లా సీనియర్ నాయకులు బాదం ప్రవీణ్ అన్నారు. ములుగు మండలం మల్లంపల్లి గ్రామంలో శనివారం జరిగిన జగదీశన్న ప్రథమ వర్ధంతి సభకు ఆయన హాజరైనారు. ఈ సందర్భంగా జగదీశన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి కన్నీరు పెట్టుకున్నాడు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ములుగు జిల్లాలో జడ్పీ చైర్మన్ హోదాలో ఎంతో మందికి సహాయం అందించాడని తెలిపారు. జిల్లాలో ఆయన లేని లోటు కనిపిస్తుందని, ఆయనతో చైసిన రాజకీయ ప్రస్తానం మరువలేక పోతున్నామని ఆయన ఆవేదన చెందారు. ఒక జిల్లా జడ్పీ చైర్మన్ హోదాలో ఉన్నప్పటికీ ఎలాంటి అహంకారానికి పోకుండా చిన్నా పెద్ద వాళ్లను పలకరిస్తూ ప్రతి ఒక్కరిలో కలిసి పోయి వారి సమస్యల సాధనకు నిబద్ధతతో పనిచేశాడని అన్నారు. ములుగు జిల్లా ప్రజలు ఆయన మరణాన్ని జీర్ణించుకోలేక పోతున్నారని తెలిపారు. నిస్వార్ధ రాజకీయ నాయకుడు, నిత్యం ప్రజల మధ్య ఉండి సేవలందించే నాయకుడిగా ఆయనకు మంచి పేరుందని ఆయన అన్నారు. తానే జడ్పీ చైర్మన్‌ను తనకు అందరు సలాం చేయాలని అనుకునే మనస్థత్తం జగదీశన్నది కాదని, ప్రతి ఒక్కరికి ఆయన నమస్కరించి యోగ క్షేమాలు తెలుసుకునే వారని బాదం ప్రవీణ్ తెలిపారు. ములుగు జిల్లాలో తానొక్కడినే నాయకుడిగా ఎదగాలని ఏనాడు చూడలేదని, జిల్లాలోని ప్రతి ఒక్కరిని నాయకుడిగా ఎదిగేలా ప్రోత్సహించే వాడని ఆయన పేర్కొన్నారు. ములుగు జిల్లా ఏర్పడిన తరువాత మొదటి జడ్పీ చైర్మన్‌గా పనిచేసిన కాలంలో ములుగు జిల్లాను ఎంతగానో అభివృద్ధి చేశారని, కొత్తజిల్లాలో ఆయన హయాంలో ప్రస్తుతం కనిపిస్తున్న పలు అభివృద్ధి పనుల్లో ఆయన చేసినవే చాలా ఉన్నాయని బాదం ప్రవీణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన వెంట ఎంపీటీసీల ఫోరం ములుగు జిల్లా నాయకులు పోరిక విజయ్, యూత్ జిల్లా అధ్యక్షులు కోగిల మహేష్, బైకాని సాగర్, దుర్గం రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కెరటం జగదీశన్న

**నివాళులర్పించిన గోవిందరావుపేట ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు లకావత్ నరసింహ నాయక్**

*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా జన హృదయాలలో నిలిచిపోయిన జననేత ఉద్యమ కెరటం కీ.శే కుసుమ జగదీశన్న అని గోవిందరావుపేట మండల ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్‌లు అన్నారు. గోవిందరావుపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, ఉద్యమకారులు, వివిధ సంఘాల నాయకులు, కార్యకర్తలతో కలిసి జగదీశన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆ తరువాత మల్లంపల్లి గ్రామానికి వెళ్లి ఆయన ప్రథమ వర్ధంతి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీపీ సూడి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు లకావత్ నరసింహ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటులో కేసిఆర్ వెంట నడిచి రాష్ట్ర ఏర్పాటుకు ఎనలేని కృషి చేశాడని అన్నారు. జగదీశన్న మన మధ్య లేకపోవడం తీరని బాధ అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోవిందరావుపేట మాజీ రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ పిన్నింటి మధుసూదన్ రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు అక్కినపల్లి రమేష్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ బాబర్, సీనియర్ నాయకులు ఉట్ల పృథ్వీ రాజ్, డా. హేమాద్రి, మాజీ సర్పంచ్ వాగ, చల్వాయి గ్రామ కమిటీ అధ్యక్షులు నామ్ పూర్ణచందర్, అధికార ప్రతినిధి బూరేటి మధు, ఉట్ల మోహన్, మండల మహిళా అధ్యక్షురాలు బత్తుల రాణి, బైకాని ఓదెలు, కొండ రమేష్, అన్ని గ్రామాల కమిటీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ పిల్లలకు యూనిఫాంలు అందజేయాలి

**ఏకరూప దుస్తులు జూలై 5 వరకు సిద్ధం చేయాలి**
**ములుగు జిల్లా పరిపాలనాధికారి దివాకర టి.ఎస్**

*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*



అంగన్‌వాడీ ఏకరూప దుస్తులను జూలై 5వ తేదీ లోపు సిద్ధం చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. డిఆర్‌డిఏ శ్రీనివాస్ కుమార్‌తో కలిసి ములుగు మండలంలోని పాల్సాబ్ పల్లెకు వెళ్లి గ్రామంలోని మహిళా సంఘాల సభ్యులు సిద్ధం చేస్తున్న యూనిఫాంలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలకు ఆర్థిక భరోసా ఇవ్వాలనే లక్ష్యంతో ప్రభుత్వం అంగన్‌వాడీ యూనిఫాం లను మహిళా సంఘాలకు అప్పగించారని తెలిపారు. ఏకరూప దుస్తుల తయారీలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఒక క్రమ పద్ధతిలో కుట్టి ప్రక్రియ పూర్తి చేయాలని, నిర్ణయించిన గడువులోపు విద్యార్థులకు యూనిఫాంలు పంపిణీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా ఆయన వెంట డిపిఎం, ఏపీఎం తదితరులు పాల్గొన్నారు.

## మాజీ పీసీసీ అధ్యక్షులు శ్రీనివాస్‌కు ఘనంగా నివాళి

*హాలియా, ప్రభాతవార్త, జూన్ 29:*



ఉమ్మడి అంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షులు ధర్మపురం శ్రీనివాస్‌కు నాగార్జున సాగర్ నియోజకవర్గ మున్నూరు కాపు సంఘం అధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా శనివారం హాలియాలోని బస్టాండ్ వద్ద ఉన్న తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద శ్రీనివాస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి సంఘం నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. కార్యక్రమంలో నియోజకవర్గ అధ్యక్షులు అకుల శ్రీనివాస్, మున్సిపాలిటీ అధ్యక్షులు గోపిశెట్టి నర్సింహా, కొత్త వెంకటేష్, నల్లగొండ సుధాకర్, అవుల జెన్నయ్య, కేసానియాదయ్య, చాపల నరేందర్, కేసాని అంజ నేయులు, అకుల కొండలు, బండి ఈశ్వరయ్య, ర దంతాల యాదయ్య, కేసాని వెంకటయ్య, చాపల వెంకన్న, గోపిశెట్టి మధ/, ఎడ్ల అంజనేయులు, ఎడ్ల సోమయ్య, అవుల మహేష్ తదితరులు పాల్గొన్నారు.



**ఏటూరునాగారం వార్త**
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## శ్రీహేమాచల ఆలయ భూముల కౌలు వేలం

**తక్కువ ధరకే కౌలు వేలం**

*మంగపేట జూన్29, ప్రభాతవార్త*



మంగపేట మండలంలోని మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనృసింహ స్వామి ఆలయానికి భక్తులు ఇచ్చిన భూములు శంకర్‌రాజుపల్లి, ఉప్పుగుంటలో ఉన్న వాటికి శనివారం మల్లూరు గుట్టపై వేలాన్ని నిర్వహించారు. మల్లూరు శ్రీహేమాచల లక్ష్మీనర్సింహ స్వామి వారి భూముల కౌలు వేలం పాటను స్వామి వారి పేరు మీద ఉన్న భూములు ఏటూర్‌నాగారం మండలంలోని శంకర్‌రాజుపల్లి గ్రామంలో గల 1ఎకరం 28గుంటల భూమిని కౌలు వెలాన్ని నిర్వహించారు. దానికి రూపాయలు 16వేల 6వందల ఆదాయం వచ్చింది. గత సంవత్సరం రూపాయలు 11వేలు మాత్రమే వేలంలో ఆదాయం వచ్చింది. తాడ్వాయి మండలంలో ఉన్న కాటాపూర్ శివారులో గల ఉప్పుగుంటలో 26ఎకరాల 5గుంటల భూమి నుండి కౌలు వేలం నిర్వహించగా రూపాయలు 26వేలు కౌలు వచ్చింది. గత సంవత్సరం కేవలం రూపాయలు 12వేలు కౌలు వచ్చింది. ఈ వేలం కాల పరిమితి జూలై1,2024 నుండి మే31,2025 వరకు ఉంటుందని ఆలయ కార్యనిర్వాహణా అధికారి మహేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు..

## ములుగు మెడికల్ కాలేజీ, సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. అనసూయ సీతక్క**

*ములుగు, జూన్ 29, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కళాశాల సమీకృత కలెక్టరేట్ కార్యాలయం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క అన్నారు. ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ తో కలిసి నూతనంగా నిర్మిస్తున్న మెడికల్ కాలేజీ, సమీకృత కలెక్టరేట్ నిర్మాణ పనులను ఆమె శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నిర్మాణ పనులలో పెంచాలని, అవసరమైతే అదనపు వర్కర్స్‌తో పనులు చేయించాలని నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ వేగంగా పూర్తి చేయాలని అన్నారు. నూతన కలెక్టరేట్ వచ్చే రహదారి కూడా వేగంగా పూర్తి చేయాలని అధికారులను సూచించారు. నూతనంగా మెడికల్ కాలేజీలో ఎన్ని కోర్సులు అందుబాటులో ఉంటాయి, ఎంత మంది విద్యార్థులు వచ్చే అవకాశం ఉందని, వారికి అందించే సదుపాయాలు ఎలా ఉంటాయి, అనే తదితర అంశాలను వైద్య కళాశాల ప్రిన్సిపాల్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ సత్యపాల్ రెడ్డి, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. మోహన్ లాల్, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డా. జగదీశ్వర్, ఆర్ అండ్ బి అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పెండింగ్ ఉన్నా ధరణి దరఖాస్తులను పరిష్కరించాలి

## -సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తులను వారం రోజులలోగా పరిష్కరించాలని సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ అన్నారు. శనివారం పెండింగ్ ఉన్న ధరణి దరఖాస్తుల పరిష్కార స్వభావంపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు ఐ.డి.ఓ.సి కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్‌లో సీసీఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ జిల్లాలలో ఎక్కువ రోజుల నుండి తహసీల్దార్, ఆర్డిఓ స్థాయిలోనే దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. 14 రకాల అంశాలతో కూడిన దరఖాస్తులు ధరణిలో పెండింగ్ ఉన్నాయని, అన్ని పెండింగ్ దరఖాస్తులను వారం రోజులుగా పూర్తి చేయాలని సూచించారు. జిల్లాలలో నూతనంగా నిర్మించ బోతున్న సమీకృత గురుకుల పాఠశాలలు, కళాశాలలు స్థల సేకరణ చేయాలని ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లా డుతూ తహసీల్దార్లతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 12 మండ లాలలో వివిధ కారణాల వల్ల 1826 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, పెండింగ్ దరఖాస్తులు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పరిష్కారానికి చర్యలు చేపట్టేందుకు మూడు రోజుల క్రితం తహసీల్దార్లు, ఆర్డిఓ తో సమీక్ష నిర్వహించామని వారం రోజుల లో పెండింగ్ ఉన్న అన్ని దరఖాస్తులు పూర్తి చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. సమీకృత గురుకుల పాఠశాలల కాంప్లెక్స్ కోసం ఘనపురం మండలం మైలారం శివారులో 40 ఎకరాల స్థలాన్ని కేటాయించినట్లు తెలిపారు. భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తు చేయుటపై ప్రజలకు అవగాహన కల్పనకు తహసీల్దార్ కార్యాలయాల్లో ధరణి డెస్క్ ద్వారా సలహాలు సూచనలు ఇవ్వాలని తెలిపారు. ఏ సమూనాకు ఏ విధంగా దరఖాస్తు చేయాలన్న అంశాలపై ప్రజలకు అవగాహన కొరకు తహసీల్దార్ కార్యాలయాల్లోనూ మీ సేవా కేంద్రాల్లోను ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని తెలిపారు. సక్సేషన్ కొరకు వచ్చిన దరఖాస్తులు పరిశీలన తదుపరి వారసులకు నోటీస్ జారీ చేయాలని, ఎలాంటి అభ్యంతరం లేదని కుటుంబ సభ్యుల నుండి ధ్రువీకరణ తీసుకున్న తుదుపరి మాత్రమే సక్సేషన్ చేయాలని ఆయన సూచించారు. ఏదేని దరఖాస్తు తిరస్కరిస్తే అందుకు కారణాలను దరఖాస్తు దారునికి లిఖిత పూర్వకంగా తెలియజేయాలని పేర్కొన్నారు. ఏదైనా సమస్య ఉంటే తన దృష్టికి తేవాలని ఆయన సూచించారు. వరదల వల్ల ఎలాంటి ప్రాణ హాని కలుగకుండా ముందునుండే యంత్రాంగం సర్వం సన్నద్ధంగా ఉండాలని తెలిపారు. మండల స్థాయి వరద, కమ్యూనికేషన్ ప్రణాళిక తయారు చేయాలని అన్నారు. మండల స్థాయి ప్రణాళిక తయారు చేయనున్నామని, సోమవారం వరకు మండల స్థాయి వరద ప్రణాళిక నివేదికలు అంద చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. ముందస్తు సన్నద్ధత చాలా చాలా ముఖ్యమని అన్నారు. ముంపు ప్రాంత ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించాల్సి ఉంటుందని, అందువల్ల పునరావాస కేంద్రాలను గుర్తించి తగు ఏర్పాట్లు చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో మంగిలాల్, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈ.డి.ఎం. శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ముగియనున్న పదవీకాలం

## -జులై 4తో జెడ్పిటిసి,ఎంపిటిసిల పదవీ కాలం కంప్లీట్

పరకాల-ప్రభాతవార్త:

జడ్పిటిసి,ఎంపీటీసీల పదవీకాలం జులై 4వ తేదీన ముగియనున్నది. ప్రభుత్వం సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేసినట్టు ఎంపిటిసి, జెడ్పిటిసి ఎన్నికలను కూడా వాయిదా వేస్తుందా..? లేకపోతే పదవి కాలం ముగియ గానే ఎన్నికలు నిర్వ హిస్తుందా? అనేది వేచి చూడాల్సి ందే. అయితే ఈ ఎన్నికల్లో యువత పోటీ చేసేందుకు ఆసక్తి చూపు తుంది. ఎప్పుడెప్పుడా ఎన్నికలు అనే ఉత్సాహంతో ఉన్నట్టు తెలుస్తుంది. అయితే గత ప్రభుత్వం పంచాయ తీరాజ్ చట్టాలను నిర్వీర్యం చేసిందని విమర్శలు తీవ్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడిన 10 సంవత్స రాలకు రాష్ట్రంలో తొలిసారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే ఈ ప్రభు త్వామైనా జడ్పిటిసి, ఎంపిటిసిలు గుర్తించి సరిపడా నిధు లిస్తుందా? అనే గందరగోళం నెలకొంది. రోజురోజుకి రాజకీయ నిరుద్యోగిత పెరిగి పోతుడడంతో ఆ పార్టీలోనే ఆశావాహులు ఎప్పుడెప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు వెళ్తుందోనని రోజులను లెక్కించు కుంటున్నారు. మండల స్థాయిలో చక్రం తిప్పాలన్నా..మండలాన్ని తమ గుప్పెట్లో పెట్టు కోవాలన్నా... ఎంపీపీప, జడ్పిటిసి పదవులతోనే సాధ్య మవుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎంపీపీ, జడ్పిటిసిలకు అరకొర నిధులు మంజూరు చేసి ఆ వ్యవస్థను చాలా నిర్వీర్యం చేసిందనేది కాదనలేని సత్యం. పేరుకే పెద్ద పదవులు అయినా...నిధులు మాత్రన శూన్యం. ఈ పదవులకు నిధులు లేక పోవడంతో వారిని సర్పంచ్‌లు కూడా పట్టించు కోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చాలామంది రాజకీయ జీవితం ఎంపిపి, జడ్పిటిసి పదవుల నుంచి ప్రారంభ మవుతుంది. కానీ కనీసం ఎంపీపీకి మండల ఆఫీస్‌లో ఒక



ఛాంబర్ మండలాధికారులందరూ పరోక్షంగా తనకిందనే ఉంటారు. ఎంపీపీ పదవి కంటే జడ్పిటిసి స్థాయి పెద్దదైనా మండల కేంద్రంలో ఎక్కడ కూడా ఆయ నకు కుర్చీ కూడా ఉండదు. ఒక ఛాంబర్ కూడా ఉండదు. కేవలం జిల్లా పరిషత్‌లో మాత్రమే గౌరవం ఉంటుంది. ఒక జిల్లా పరిషత్ చైర్మన్‌కు మాత్రమే క్యాబినెట్ ర్యాంకుతో పాటు మంచి గౌరవ వేతనంతో మంచి అలవెన్స్ లు పొందుతున్నారు. కానీ జెడ్పిటిసిలకు మాత్రం ప్రభుత్వం ఇస్తున్న గౌరవ వేతనమే సరిగా రావడం లేదు. మండలంలోని తన పరిధిలో నిధులు లేకుండా గ్రామాలకు ఎక్కడ కూడా తమ నిధులను మంజూరు చేయకుండా అడ్డుకట్ట వేశారు. ఇక గ్రామాలలో ఎంపిటిసిలకు మాత్రం వార్డు మెంబర్‌కు ఉన్న ప్రాధాన్యత కూడా లేదు. ఇప్పటికైనా జడ్పిటిసి,ఎంపిపి ఎన్నికలు ముగిసిన తర్వాత కొత్త ప్రభుత్వమైన వారికి సరైన స్థాయి సమూచిత స్థానం ఉంచేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

# ఈరోడ్ల మీదుగా వెళ్ళేదెలా

## చినుకుపడితే చిత్తడవుతున్న రోడ్లు
## రోడ్లపైనే వర్షపు నీరు
## గ్రామ పంచాయతీలకు నోచుకోని ఎన్నికలు
## ప్రశ్నార్థకంగా గ్రామాల అభివృద్ధి

మంగపేట ప్రభాతవార్త

మంగపేట మండలంలోని కమలాపురంలో రోడ్ల పరిస్థితి దయనీయంగా మారింది. ఎక్కడ చూసినా రోడ్లమీద బురద, రోడ్లపైనే వర్షపు నీరు ఈరోడ్ల మీదుగా ఏవిధంగా వెళ్ళాలని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. నిత్యం వందలాది మంది తిరిగే రోడ్డు ఈవిధంగా ఉంటే గ్రామాల్లోని రోడ్లు ఏవిధంగా ఉంటాయో వీటిని చూస్తే అర్థమవుతుంది. గత మూడు దఫాలుగా గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరగక పోవడంతో ప్రత్యేకాధికారుల పాలన కొనసాగుతుంది. దీనితో గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం నుండి నిధులు రావాల్సిందే. కమలాపురంలో రోడ్లు, సైడు కాల్వలు శిథిలావస్థకు చేరాయి. వర్షాకాలం ప్రారంభమైతే చాలు డ్రైనేజీల్లో ఉన్న మురుగునీరు, వర్షపు నీళ్ళు రోడ్డు మీదుగా పారుతున్నాయి. రోడ్లు సక్రమంగా లేక పోవ డంతో చినుకు పడితే బురదమయంగా మారుతున్నాయి. రోడ్లపైనే గుంతలు ఉండటంతో వర్షపు నీరు రోడ్డు మీదనే ఉంటున్నాయి దీనితో గ్రామంలోని ప్రజలు రోడ్ల మీదుగా వెళ్ళాలంటేనే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కమలాపురం మేజర్ గ్రామ పంచాయతీకి ఎదురుగా ఉన్న రోడ్డు వర్షపు నీటితో రోడ్డు కనిపించడం లేదు. గతంలో బిల్డ్ నడిచిన సమయంలో కూడా గ్రామ అభివృద్ధిపై దృష్టి పెట్టింది లేదు. పారిశ్రామిక ప్రాంతమైనా అభివృద్ధిలో మారు మూల గ్రామాల కన్నా అధ్వానంగా ఉన్నాయి. గత 10సంవత్స రాల క్రితం బిల్ట్ మూతపడటంతో గ్రామ పంచాయతీకి సైతం రావాల్సిన డబ్బులు ఆగిపోయి. కమలాపురంలోని పాతూరులో అంతర్గత రోడ్లు చిన్న పాటి వర్షానికే బురదమయం అవుతున్నాయి. సీసీ రోడ్లు వేసిన ప్రక్కనే మొరం పోయక పోవడంతో ప్రమాధకరంగా మారాయి. గ్రామంలోని రామాలయం ముందు రోడ్డు గుంతల మయంగా మారింది చిన్నపాటి వర్షానికి వర్షపు నీరు రోడ్డు మీదనే ఉండటంతో ఆరోడ్డు మీదుగా వెళ్ళలేని పరిస్థితి అటు రామాలయం, శ్రీశిరిడీ సాయిబాబా ఆలయం, కాలనీ రోడ్డు, టిడిపి కాలనీ, ఒడిస్సా కాలనీ, చికెన్ సెంటర్లకు వెళ్ళాలంటే వర్షపు నీటితో ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి వర్షపు నీరు ఆగకుండా రోడ్డుపై మొరం పోయించాలని, గోతులు పూడ్చాలని గ్రామస్తులు కోరుతున్నారు.





# కంతనపల్లి పెద్దచెరువు మరమత్తుపై నిర్లాక్ష్యమేళా వార్త పై స్పందించిన ప్రభుత్వం

## వార్త ఎఫెక్ట్

ప్రభాతవార్త కన్నాయిగూడెం





వార్త దినపత్రికలో జూన్ 23,2024 రోజున కంతనపల్లి పెద్దచెరువు మరమత్తు పై నిర్లక్ష్యమేళా అనే శీర్షిక ప్రచురితమైనది, దీనికి ప్రభుత్వ కార్యనిర్వాహక ఇంజనీర్ నీటిపారుదల విభాగము2 ముఖ్య కార్యనిర్వాహక ఆధికారి,వి జగదీష్ స్పందించి కంతనపల్లి పెద్దచెరువు మరమత్తు పై వివరణ తెలిపారు. కన్నాయిగూడెం మండలంలో కంతనపల్లి చెద్దచెరువు మిషన్ కాకతీయ4 ద్వార అయకట్ట480 ఎకరాలు క్రింద నిర్మించడమైనది, జి.వో ఆర్‌టి462 తేది 14,03,2018 ప్రకారం 299.80 లక్షలు మంజూరు అయినది. సిఇ సిడిఓ డ్రాయింగ్స్ ప్రకారం అంచనా విలువ 436.50 లక్షలు పెరిగిందని అన్నారు. మరల ఎస్ఎస్ఆర్ ప్రకారం 2023,2024 ప్రకారం 6.13తో చెరువు అంచన విలువ ప్రభుత్వానికి ప్రతిపానలు పంపించడం జరిగిందని వివరణలో తెలిపారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని పరిపాలన అనుమతులు రాగనే ఈ చెరువు మరమత్తులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి పంటలకు సాగు నీరు అందించెందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# ప్రతీ ఉద్యోగికి విరమణ సహజమే

## -డీఈవో రాంకుమార్ పదవీ విరమణ సన్మానోత్సవంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి



ప్రతి ఉద్యోగికి విరమణ సహజమేనని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. ఈ రోజు సాయంత్రం భూపాలపల్లి కలెక్టరేట్ లోని ఐడిఓసి సమావేశ మందిరంలో జయశంకర్ భూపాలపల్లి విద్యాశాఖా ధికారి నాగరాజు రాంకుమార్ పదవీ విరమణ సన్మానోత్స వ సభలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్య నారా యణ రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్య నారా యణ రావు మాట్లాడుతూ... ప్రతీ ఉద్యోగికి విరమణ సహజ మేనని అన్నారు. విధి నిర్వహణలో సవాళ్లు, పరిష్కార మార్గాలు, అను భవాలను డీఈవో పంచుకొని ముందుకు వెళ్లారని అన్నారు. ఉద్యోగ విర మణ అనంతరం వారి శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో గడపాలని ఎమ్మెల్యే కోరుకున్నారు. అనంతరం డీఈవో దంపతులకు ఎమ్మెల్యే గండ్ర పూలబోకే అందించి, శాలువా కప్పి ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## నాల్గవ తరగతిలో స్పోర్ట్స్‌స్కూల్

# ప్రవేశాలకు ఎంపికలు

జనగామ టౌన్, జూన్ 28 (ప్రభాతవార్త) :

తెలంగాణ రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్‌లో నాల్గవ తరగతిలో ప్రవేశాల కొరకు జిల్లాకేంద్రంలోని మినీస్టేడియంలో శనివారం జిల్లాస్థాయిలో ఎంపికలు నిర్వహించినట్లు జిల్లా యువజన క్రీడల అధికారి వెంకటరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వ ర్యంలో ధర్మ కంచలోని మినీస్టేడియంలో ఏడు ఈవెంట్లలో ఈ ఎంపికలు నిర్వ హించినట్లు తెలిపారు. అలాగే ఏడు మోటార్‌క్వాలిటీ టెస్టులు నిర్వహించడం జరి గిందన్నారు. 30మీటర్ ఫ్లయింగ్‌స్టార్ట్, స్టాండింగ్ బోర్డ్‌జంప్, 800మీటర్ రన్నింగ్, 6/10 మీటర్ షటిల్ రన్నింగ్, మెడిసిన్ బాల్ పుట్, వెర్టికల్‌జంప్, ఫ్లెక్సిబిలిటి టెస్ట్ నిర్వహించినట్లు తెలిపారు. ఇందులో ప్రతిభ కనబరిచిన వారిని జూలై 11వ తేదీన హాకీం పేటలో రాష్ట్రా స్థాయిలో జరిగే ఎంపికకు పంపించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడల అధికారి వెంకట్‌రెడ్డి తెలిపారు.

# ప్రజాపాలనలో పోలీసుల పహారాలు, నిర్భంధాలు ఎందుకు ?

### -బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి



*ప్రభాతవార్త-బాలసముద్రం:*

ప్రజాపాలనలో పోలీసులా పహారాలు, నిర్భందాలు ఎందుకు ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ అంక్షలు ఎందుకు అని బిఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి అన్నారు. రాకేష్‌రెడ్డి రెండు రోజుల క్రతం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ టూర్‌పై పలు విమర్శలు చేసిన నేపథ్యంలో అలెర్ట్ అయినా అధికార యంత్రాంగం. అడ్డుఉంటామని ప్రకటించినప్పటికి హౌస్ అరెస్టు చేయ్యడంపై రాకేష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వం అంటూ బీరాలు పలుకుతూ ప్రతిపక్ష నాయకులపై ఈ ఆంక్షలు ఎందుకు. ఆరు నెలల పాలనకే ఇంత అభద్రతా బావమా అరాచకమా అన్నారు. మాకు కొట్లాడటం కొత్తకాదు. కానీ, మేం కేవలం నిర్మాణాత్మక సూచనలు, ప్రజల కొనలో విజ్ఞప్తులు మాత్రమే చేశామన్నారు. ముఖ్యమంత్రి సహాసగం క్యాబినెట్, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఒక ప్రయివేటు హాస్పిటల్ ఓంపినింగ్ కోసం ఎగేసుకొని వస్తున్నప్పటికి వరంగల్ ముఖ్యమంత్రి వస్తున్నాడు అన్న వాతావరణం, ఆ కళే లేదు. నా ప్రెస్ మీట్ తర్వాత సీఎం పర్యటనలో మార్పులు వచ్చాయి. ప్రతిపక్ష నాయకులు ప్రశ్నించేదాక సీఎం హోదాలో ఎలా పర్యటించాలో తెలియడం లేదు పాపం. కేసీఆర్ నిర్మాణం తలపెట్టిన 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు ఎందుకు జరగడం లేదో స్పష్టం చేయాలన్నారు. ఉత్తర తెలంగాణకు పెద్ద దిక్కు, పేదలకు పెద్దాసుపత్రి ఎంజిఎం ఆసుపత్రిని సందర్శించకుండా కార్పొరేట్ ఆసు పత్రి ప్రారంభోత్సవానికి పోవడం ఏంటీ? కాకతయ కళాతోరణాన్ని అధికారిక చిహ్నాం నుండి తొలగించడంపై సీఎం స్పష్టత ఇవ్వాలన్నారు. కాకతీయ కళాతోరణం రాచరిక దర్పం అన్న వాఖ్యలు ఓరుగల్లు ప్రజలను తీవ్రంగా బాధించాయి. కాబట్టి సీఎం రేవంత్‌రెడ్డి మాటలు వెనక్కి తీసుకొని, ఓరుగల్లు ప్రజలకు బేషరతుగా బహిరంగ క్షమాపణ చెప్పాలన్నారు. అరెస్టు అయిన వారిలో రెండవ డివిజన్ కార్పొరేటర్ రవినాయక్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మండల సురేష్, దేవయ్య, కేయూ నేత కొమురన్న, యాదగిరి, లక్ష్మణ్, అశోక్, గువ్వ రాజేష్, పిన్నింటి విజయ, కొనుకటి ప్రశాంత్, శ్రీకాంత్, కార్తిక్, చందర్, కరుణాకర్, అనిల్, రవీందర్‌రెడ్డి, కుమార్, నాగరాజు, విజయ్, నిశాంత్, అన్నమాచారి పాల్గొన్నారు.

# శ్రీ భద్రకాళి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం

### రూ.30 కోట్లతో ప్రణాళిక
### మాస్టర్ ప్లాన్ ప్రకారమే పనులు చేపడతాం
### అమ్మవారికి ప్రత్యేక పూజలు
### దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు



*పోచమ్మ మైదాన్, జూన్ 29, ప్రభాతవార్త*

వరంగల్ మహానగరంలోని ప్రముఖ ప్రసిద్ధి గాంచిన శ్రీభద్రకాళి దేవస్థానాన్ని శనివారం తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ మంత్రి ప్రగడ హనుమంతరావు సందర్శించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు ఆలయ ఈవో శేషు భారతి, ప్రధాన అర్చకులు భద్రకాళీ శేషులు పూర్ణకుంభం, మంగళ వాయి ద్యాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా



గోశాలలో గోవులకు గ్రాసం పెట్టిన అనంతరం కొలువు తీరిన ఆది శంకరాచార్యులను, వల్లభ గణపతిని దర్శించుకున్నాక ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నర్విహించారు. అనంతరం మహా మండపంలో కమిషనర్ హనుమంతరావుకు ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు ఆధ్వర్యంలో వేద పండితులు, అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేష వస్త్రాలు బహుకరించి ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అభివృద్ధిపై అర్చకులతో ఆయన కులంకుశంగా చర్చించారు. ఆలయం పక్కన ఉన్న భూమిని పరిశీలించారు. అనంతరం కమిషనర్ హనుమంతరావు మాట్లాడుతూ దేవాలయ అభివృద్ధి మాడవీధులల పనులపై అర్చకులతో చర్చించారు. భద్రకాళి ఆలయంలో 30 కోట్లతో మాఢ వీధుల పనులు ప్రారంభం అయ్యాయని, ఆలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని డిప్యూటీ కమిషనర్ శ్రీకాంతరావు వివ రించారు. ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్‌ను కమిషనర్ పరిశీలించారు. ప్లాన్ ప్రకారం పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారు. ఆలయ అభివృద్ధికి పూర్తి సహాయ సహకారాలు అంది స్తామన్నారు. ఇంకా అవసరమైన నిధుల వివరాలతో నివేదిక సిద్ధం చేసి పంపా లన్నారు. అనంతరం మాఢవీధులను కమిషనర్ పరిశీలించారు. అన్న దాన సత్రం, వేద పాఠశాల భవనాలు పరిశీలించారు. అన్నదాన సత్రం, వేద పాఠశాల భవనాలు ఆలయానికి సంబంధించిన ఇతర నిర్మాణ పనుల వివరాలు అడిగి తెలుసుకున్నారు నాణ్యతలో ఎటువంటి రాజీ లేకుండా పనులు చేపట్టాలని కమిషనర్ తెలిపారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం పనులు జరిగేలా చొరవ చూపాలని అర్చకులు, ఆలయ అధికారులు కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ వెంట వరంగల్ డిప్యూటీ కమిషనర్ టి.శ్రీకాంత్, సహాయ కమిషనర్ రామాల సునీత, మేడారం ఈవో టి.రాజేందర్, ఇన్స్‌పెక్టర్లు సంజీవరెడ్డి, అనిల్ కుమార్, రీజనల్ జాయింట్ డైరెక్టర్ జగన్, రీజనల్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ రాములు, డిపిఆర్ఓ కిర్మణయి, దేవాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.




## సిఎం రాకతో నగరం క్లీన్ అండ్ గ్రీన్

### 48 గంటలుగా చెమటోడ్చిన అధికారులు, సిబ్బంది



*పోచమ్మ మైదాన్, ప్రభాతవార్త*

హైదరాబాద్ తర్వాత అతిపెద్ద నగరంగా గ్రేటర్ వరంగల్ మహా నగరానికి పేరు ఉంది. శనివారం ప్రారం భోత్సవాలు, నగర అభివృద్ధి పనుల సమీక్షా సమావేశంలో పాల్గొనడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రేటర్ వరంగల్ మహానగరానికి వస్తున్నారు అనగానే 48 గంటల క్రితం నుంచి నగరాన్ని అధికారులు జల్లెడ పట్టి సిబ్బందితో క్లీన్ అండ్ గ్రీన్‌తో పాటు సిఎం వెళ్లే రహదారులన్నీ శుభ్రం చేసి అందంగా తీర్చి దిద్దారు. ఇప్పటిలాగే ఎల్లపుడు నగరంలో శానిటేషన్, రోడ్డుపై వ్యర్థాలు, చెత్తచెదారం లేకుండా బల్దియా పరిధిలోని పలు ప్రాంతాలు రోడ్లను అభివృద్ధి చేయడం బల్దియా అధికారుల పర్యవేక్షణలో నగరాన్ని అందంగా తీరినచ దిద్దుతారని నగర వాసులు ఆకాంక్షిస్తున్నారు.

## ఆశలు రేకెత్తిస్తున్న రుణమాఫీ

### మొదటి పేజి తరువాత

రూ.5 నుంచి 6 కోట్ల రుణాలు తీసుకున్నారు.అయితే బ్యాంకులో రుణం చెల్లించలేదని బ్యాంకు అధికారులు రైతులపై ఒత్తిడి చేస్తున్నారు.దీంతో రైతులు బ్యాంకులకు వెళ్లాలంటేనే జంకుతున్నారు.ఎక్కువ మంది రైతులు బ్యాంకులు ఇచ్చే రుణం మీద ఆధారపడి పంటలను సాగు చేస్తుంటారు.గతంలో వడ్డీ వ్యాపారస్తుల నుంచి పెట్టుబడి తెచ్చుకునేవారు.ఇప్పుడు అప్పులు ఇస్తుండటంతో ప్రయివేట్ అప్పులు తగ్గాయి.రుణమాఫీ కాకపోవడంతో బ్యాంకులకు రైతులు వెళ్లే పరిస్థితులు లేవు.ఒక్కో గ్రామంలో రూ.6 కోట్లకు పైగా పంట రుణాలు తీసుకున్నారు.పంట రుణంతో పాటు బంగారం తాకట్టు పెట్టి సైతం సాగుకే వాడుకున్నారు.తెలంగాణ ప్రభుత్వం పంట రుణాలు మాఫీ చేస్తే...రైతులకు భారీ ఊరట లభిస్తోంది.ఇక భూమి తాకట్టు రుణాలు సైతం ఉన్నాయి.వీటిపై తెలంగాణ ప్రభుత్వం నుంచి ఒక ప్రకటన రావాల్సి ఉంది.

**ఖరీఫ్‌కు పెట్టుబడులు కరువు...**

ఖరీఫ్ సాగు ఊపందుకుంది.ముఖ్యంగా వాణిజ్య పంటలయిన పత్తి, మిర్చి, మొక్కజొన్న పంటలను అధికంగా సాగు చేస్తారు.ఈ పంటలకు పెట్టుబడి ఎకరాకు రూ.40 వేల నుంచి లక్ష వరకు అవుతోంది.పెట్టుబడుల కోసం రైతులు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు.రుణమాఫీ త్వరితగతిన అయితే తిరిగి రుణం తీసుకునే అవకాశాలు ఉంటాయి.ఖరీఫ్ సాగు ప్రారంభమై 20 రోజులు దాటింది.పంటల సాగుకు రైతులు అప్పుల కోసం బ్యాంకుల చుట్టూ తిరిగినా..పాతవి చెల్లించకుండా తిరిగి ఇవ్వలేమని చెబుతున్నారు. దీంతో తిరిగి పాతకాలం సాగు చేసే గడ్డు పరిస్థితులు నెలకొన్నాయని రైతు సంఘాల నాయకులు అంటున్నారు.

# సీఎం వరంగల్ పర్యటన సక్సెస్

### మెగా టెక్స్‌టైల్ పార్క్, సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి పరిశీలన
### మొక్కను నాటి వన మహోత్సవం ప్రారంభించిన రేవంత్‌రెడ్డి
### హనుమకొండలో అధికారులతో సమావేశం
### వరంగల్ అభివృద్ధిపై రివ్యూ
### పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు
### సొంత పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పర్యటనకు దూరం

*వరంగల్ ప్రతినిధి, ప్రభాతవార్త :*

సీఎం రేవంత్‌రెడ్డి శనివారం వరంగల్ జిల్లాలో పర్యటించారు. హైదరాబాద్ నుంచి గీసుకొండ మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్‌కు సీఎం రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో నేరుగా శనివారం మధ్యాహ్నం 1.15 గంటలకు చేరుకున్నారు. హెలికాప్టర్‌లో సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కొమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, రామోదర రాజనర్సింహలు వచ్చారు. హెలిప్యాడ్ వద్ద మంత్రులు, అధికారులు సీఎంకు పుష్పగుచ్ఛాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వనమహోత్సవంలో భాగంగా టెక్స్‌టైల్స్ పార్క్ ఆవరణలో మొక్కను నాటారు. ఈ సందర్భంగా వనమహోత్సవం లోగోను మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ క్రమంలో టెక్స్‌టైల్స్ పార్క్‌కు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని కంపెనీలు వచ్చాయి.. ఎంత మందికి ఉపాధి లభిస్తుందనే వివరాలతో పాటు టెక్స్‌టైల్స్ పార్క్‌కు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు సీఎంకు వివరించారు. ఈ సందర్భంగా టెక్స్‌టైల్స్ పార్క్‌కు సంబంధించిన పవర్‌పాయింట్ ప్రజంటేషన్, ఫొటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. టెక్స్‌టైల్ ప్రాంతాన్ని ప్రత్యేక జోన్‌గా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. అక్కడి నుంచి సీఎం రోడ్డు మార్గంలో ప్రత్యేక కాన్వాయ్‌లో వరంగల్‌లో ప్రభుత్వం నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి చేరుకున్నారు.





**అధికారులపై సీఎం ఆగ్రహం..**

సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రి సందర్శించిన సీఎం అక్కడి పనుల పురోగతిని పరిశీలించారు. ఈ క్రమంలో స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మాణం విషయంలో ఇష్టారీతిన అంచనా వ్యయం పెంచడంపై అధికారులపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎలాంటి అప్రూవ్ లేకుండా రూ.1100 కోట్లున్న అంచనా వ్యయాన్ని రూ.1726 కోట్ల వ్యయం ఎలా పెంచుతారని సీరియస్ అయ్యారు. నిర్దేశిత గడువులోగా యుద్ధప్రాతిపదికన ఆస్పత్రి నిర్మాణం పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌కు చేరుకుని మహిళా శక్తి క్యాంటిన్ సీఎం ప్రారంభించారు. ఆ తర్వాత వరంగల్ అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**ఎమ్మెల్యే మాధవరెడ్డి డుమ్మా..**

నర్సంపేట ఎమ్మెల్యే దొంతు మాధవరెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి పర్యటనకు డుమ్మా కొట్టారు. రేవంత్‌రెడ్డి వరంగల్ పర్యటన నేపథ్యంలో జిల్లాకు చెందిన పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఇతర ముఖ్యనాయకులు అంతా హాజరై సీఎంను కలిశారు. అయితే సొంత పార్టీ ఎమ్మెల్యే మాధవరెడ్డి మాత్రం సీఎం టూర్‌కు దూరంగా ఉండడంపై హాట్ టాపిక్‌గా మారింది. మాధవరెడ్డి ఏదైనా అసంతృప్తితో సీఎం పర్యటనకు దూరంగా ఉన్నారా..? లేదా బిజీ షెడ్యూల్ వల్ల రాలేకపోయారా అనేది కాంగ్రెస్ పార్టీలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఏదీ ఏమైనా సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్ జిల్లా పర్యటన సక్సెస్ కావడంతో పార్టీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేశారు.

# విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముందు నిరసన

**- నీట్ పరీక్షను యన్‌టీఏ సంస్థను వెంటనే రద్దుచేయాలని డిమాండ్**

*జనగామ టౌన్, జూన్ 28 ప్రభాతవార్త :*

నీట్ పరీక్షను యన్‌టీఏ సంస్థను వెంటనే రద్దుచేయాలని జనగామ జిల్లా విద్యా పరిరక్షణ కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జనగామ జిల్లా కలెక్టరేట్ వద్ద విద్యాపరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన తెలిపి పరిపాలన అధికారికి మెమోరాండం అందచేశారు. ఈసందర్భంగా తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ రాష్ట్ర బాధ్యులు డి.శ్రీనివాస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని చొక్కయ్య మాట్లాడుతూ విద్యావ్యవస్థలో పరీక్ష వ్యవస్థ అనేది మూలస్తంభం అది విశ్వసనీయతను కోల్పోతే మొత్తం విద్యావ్యవస్థ కుప్పకూలుతుందని, నీట్ పరీక్ష ఇప్పుడు విశ్వసనీయత కోల్పోయిందన్నారు. 23లక్షల మంది విద్యార్థులు ఏళ్ల తరబడి కష్టపడి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటూ నీట్ పరీక్షకు తయారయ్యారని కానీ వారి కష్టం బూడిదలో పోసిన పన్నీరులా అయిపోయిందన్నారు. పేపర్లు లీక్‌చేసి అమ్ముకున్నారని, జవాబులురాయని దాదాపు యాభైవేల మంది విద్యార్థులకు ఎన్‌టీఏ అధికారులు మార్కులు ఇచ్చారని, ఫలితంగా ఎన్నడూలేని విధంగా 67మంది విద్యార్థులకు



మొదటిర్యాంకు వచ్చిందని, ఇన్ని తీవ్రమైన అవకతవకలు జరిగాయి కాబట్టి నీట్‌పరీక్షను రద్దుచేసి తిరిగి నిర్వహించాలన్నారు.ఇదే ఎన్‌ఏఏ సెంట్రల్ యూనివర్శిటీలలో ప్రవేశం కోసం నెట్ పరీక్ష నఙర్వహిస్తుందని అక్కడ కూడా పేపర్లు లీకేజీలు అవడం, అమ్ముకోవడం జరిగాయని, ఇటీవల ప్రభుత్వమే నెట్ పరీక్షను రద్దుచేసిందని, ఇటువంటి పరిస్థితుల్లో ఎన్‌టీఏ నీట్, నెట్ విషయంలో ఇతర పరీక్షల విషయంలో సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించడం లేదుకనక ఎన్‌టీఏను కూడా రద్దు చేయాలన్నారు. ఎన్‌ఏఏ ముందునుంచి ఉన్నప్పటికీ జాతీయ విద్యావిధానం ద్వారా దానికి విధానపరమైన ఆమోదం దొరికిందని,ఈ విధానాల వలన అటు యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తికి, ఇటు రాష్ట్ర ప్రభుత్వాల అధికారాలకు సమైక్య స్ఫూర్తికి భంగం కలుగుతుందన్నారు. ఇప్పటికైనా ఈ నీట్ పరీక్షను రద్దుచేసి వాటిని రాష్ట్రాలకు, యూనివర్శిటీలకు అప్పగించాలని తెలంగాణ విద్యాపరిరక్షణ కమిటీ డిమాండ్ చేస్తుందన్నారు. నీట్,యుజీసీ, నెట్ పరీక్షలలో తీవ్రమైన అవకతవకలకు పాల్పడిన ఎన్‌ఏఏ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని, దోషులను కఠినంగా శిక్షించాలని, నీట్, సీయుసెట్, నెట్ లాంటి కేంద్రీకృత పరీక్షలను రద్దుచేసి ఇంతకుముందు ఉన్నట్లు వాటి నిర్వహణను రాష్ట్ర ప్రభుత్వాలకు, యూనివర్శిటీలకు అప్పగించాలని, కేంద్రీకృత పరీక్ష విధానాలకు కారణమైన జాతీయ విద్యావిధానాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించి రాష్ట్ర అవసరాలకు అనుగుణంగా ఒక విద్యావిధానాన్ని తయారు చేయాలన్నారు. సీబీఐ తో కాకుడా నీట్, నెట్ అవకతవకలపై సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో జ్యుడిషియల్ కమిటీ వేసి విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. అనంతరం తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రంను జిల్లా పరిపాలన అధికారికి అందించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా విద్యాపరిరక్షణ కమిటీ అధ్యక్షులు బి.లక్ష్మయ్య, ప్రధాన కార్యదర్శి బత్తిని చొక్కయ్య, నాగుల రాజు, దివాకర్‌రెడ్డి, ప్రభారెడ్డి, రాజారెడ్డి, యం.లక్ష్మణ్‌జీ, వసంత, ఉమాదేవి, శ్రీనివాసచారి, ఆంజనేయచారి తదితరులు పాల్గొన్నారు.

## దర్థెపల్లి గ్రామసమస్యలపై సమీక్ష సమావేశం

*పాలకుర్తి, జూన్ 28 ప్రభాతవార్త :*



పాలకుర్తి మండలం దర్థెపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం గ్రామాలలో ఉన్న ప్రధాన సమస్యల గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో ఉన్న రెండు మంచినీటి బావులను గ్రామస్తులతో కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి సందర్శించి అక్కడి స్థితి గతులను తెలుసుకున్నారు. కాలనీలను సందర్శించి అక్కడ ఉన్న తీవ్రమైన సమస్య కరెంటు లైన్ పూర్తిగా ఇండ్లపై నుంచి పోవడం గమనించినట్లు, వ్యవసాయ భూముల వద్ద దారిని రిశీలించినట్లు తెలిపారు. అన్ని సమస్యలను గ్రామ ప్రజల సమక్షంలో తెలుసుకుని వాటిని ఎమ్మెల్యే, ఇన్‌చార్జిలకు తెలియచేసి సమస్యలుపరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలలో ఏవిధంగా ముందుకు వెళ్లాలి ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమాలు ప్రజలలో ఏవిధంగా ముందుకు తీసుకెళ్లాలనే విషయాలపై చర్చించుకున్నారు. మరోసారి పాలకుర్తి నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన స్థానిక సంస్థల ఎన్నికలలో సత్తా చాటాలని ప్రతీ ఒక్క కార్యకర్త కష్టపడి పనిచేసి గ్రామాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు భూముల దండయ్య, మాజీ సర్పంచ్ జలగం కుమార్, ఎంపీటీసీ మంద సోమయ్య, సీనియర్ నాయకులు రామచంద్ర, సోమయ్య, యూత్‌నాయకులు నరేష్, మహిళా నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మీ సేవాకేంద్రాలు

*పాలకుర్తి, జూన్ 28 ప్రభాతవార్త :*

గ్రామ గ్రామాన మీ-సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తున్నట్లు పాలకుర్తి అధికారులు శనివారం తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ గ్రామంలో మీ సేవా కేంద్రం ఏర్పాటుకు స్వయం సహాయక సంఘాల మహిళలకు కేటాయించి ఇందుకోసం రూ.2.50లక్షల రుణంతోపాటు ఇంటర్ పాసైన మహిళలను ఆపరేటర్లుగా ఎంపికచేసి వారికి నెలరోజుల శిక్షణ ఇచ్చి ఆగస్టు 15వ తేదీలోగా ప్రారంభించనున్నట్లు వివరించారు.

## వరుస దొంగతనాలతో బెంబేలెత్తుతున్న రైతులు

**- పోలీసులకు సవాల్‌గా మారిన కేబుల్ చోరీలు**

*రఘునాథపల్లి, జూన్ 28 ప్రభాతవార్త :*



రఘునాథపల్లి మండలంలోని ఆయా గ్రామాలలో గత నెలరోజుల నుంచి వ్యవసాయ బావుల వద్ద వరుసగా కేబుల్ వైర్ చోరీలతో రైతన్నలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని కోమల్ల, రఘునాథపల్లి, వెంకటాయపాలెంలో గుర్తుతెలియని దుండగులు కేబుల్ చోరీచేశారు. ఇది మరువక ముందే శనివారం తెల్లవారుజామున గోవర్ధనగిరి గ్రామంలో సుమారు 15మంది రైతులకు సంబంధించఇన బోరుకేబుల్ వైర్లను దుండగులు కట్‌చేసుకొని వ్యవసాయ బావులవద్దనే కేబుల్‌కాల్చి కాపర్‌వైరును దుండగులు ఎత్తుకెళ్లారు. పోలీస్‌స్టేషన్‌కు అతిసమీపంలో ఉన్న గ్రామాలనే దుండగులు టార్గెట్ చేస్తూ వరుసగా బోర్‌మోటారు కేబుల్ ఎత్తుకెళ్లడం పోలీసులకు సవాల్‌గా తయారైంది. ఈసందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ వర్షాకాలం సమీపించడంతో ఇప్పటికే ఆరుతడి పంటలు సాగుచేసుకొని వరినార్లు పోసుకున్నామని తెలిపారు. పొలం దున్నే సమయంలో గుర్తుతెలియని దుండగులు స్టార్టర్ నుంచి మోటారు వరకు కేబుల్‌వైర్‌కట్ చేసుకొని పోవడంతో వాటికి మరమ్మతులు చేసేందుకు సుమారు ఒక్కో రైతుకు వెయి రూపాయలను నుంచి 15వందల వరకు ఖర్చవుతుందని బాధిత రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా పోలీసులు రాత్రివేళల్లో పెట్రోలింగ్ నిర్వహించి కేబుల్‌వైర్ చోరీలను అరికట్టాలని రైతులు కోరుతున్నారు. లేనిపక్షంలో పంటలను పండించే అవకాశం కోల్పోయే ప్రమాదం ఉందని రైతులు వేడుకుంటున్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

స్టేషన్‌ఘన్‌పూర్ మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 30న నిర్వహించనున్నట్లు ఎంపీడీవో ఉమాదేవి ఒక ప్రకటనలో తెలియచేశారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, ప్రత్యేక అధికారులు, మండల అధికారులు హాజరు కావాలని ఎంపీడీవో ప్రకటనలో పేర్కొన్నారు.

**జనగామ వార్త**



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## కేయూ ప్రహరీ గోడ పనులు ప్రారంభం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :*



కేయూ భూముల పరిరక్షణకు శ్రీకారం చట్టినట్లు రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి వెల్లడించారు. ఇన్‌చార్జి వైస్‌ఛాన్సలర్ వాకాటి కరుణ ఆదేశాలతో ప్రహరీగోడ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయినట్లు నిర్మాణ ప్రాంతంలో క్లీనింగ్ మొదలైందని, మొత్తం క్యాంపస్ చుట్టు ఏడు కిలోమీటర్లపైన చేపట్టేఈ నిర్మాణానికి రూ.10కోట్లు వెచ్చిస్తున్నట్లు, ఇందుకు గాను జిల్లా యంత్రాంగం కూడా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ అధికారులతో సంప్రదించినట్లు తెలిపారు. ఆరునెలలో పనిని పూర్తిచేసే విధంగా రాష్ట్ర విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. మొదట ప్రధాన రహదారి కరీంనగర్ రోడ్డువైపు పనులు ప్రారంభించినట్లు తెలిపారు. అదేవిధంగా నూతన 200పడకల మహిళా వసతి గృహానికి కావాల్సిన మంచాలను కూడా సమకూరుస్తున్నట్లు, ఇటీవల జరిగిన పాలక మండలి సమావేశంలో అనుమతి మంజూరైనట్లు, నూతనంగా నిర్మించిన కామన్ మెస్‌లో కూడా ఇబ్బంది లేకుండా ఒకేసారి మూడువందల మంది విద్యార్థులు భోజనం చేసేవిధంగా అవసరమైన డైనింగ్ టేబుళ్ల కొనుగోలుకు అనుమతి వచ్చినట్లు తెలిపారు. విశ్వవిద్యాలయ కేంద్ర గ్రంథాలయం ఆవలలో బాలికల కొరకు వాష్‌రూమ్‌లు, ఇతర మౌలిక సదుపాయాల కొరకు పెట్టిన ప్రతిపాదనలకు కూడా అనుమతి ఫైనాన్స్ కమిటీలో ఈసీలో అనుమతి వచ్చిందని వెల్లడించారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి అధికారి ఆచార్య ఎన్.వాసుదేవరెడ్డి పనులను పర్యవేక్షణ చేస్తున్నారని, పనులు వేగవంతంగా నాణ్యతతో పకడ్బందీగా జరగాలని ఇన్‌చార్జి వీసీ వాకాటి కరుణ సూచించారని, ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుంటున్నారని ఆచార్య మల్లారెడ్డి తెలిపారు.

## ఆర్ట్స్ కళాశాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :*



యూనివర్శిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో క్లీన్ అండ్‌గ్రీన్ కార్యక్రమం ప్రతీ శనివారం చేపట్టాలని యూనివర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి ఇచ్చిన ఉత్తర్వుల ప్రకారం శనివారం ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ విభాగం ఫ్లయింగ్ ఆఫీసర్ డా.బి.ప్రసాద్ ఆధ్వర్యంలో 30మంది ఎన్‌సీసీ క్యాడెట్స్ పాల్గొని కళాశాల పరిధిలో చెత్తచెదారం, పిచ్చిమొక్కలు, ప్లాస్టిక్‌లను ఏరివేశారు. ఇదే స్ఫూర్తిని ప్రతీ ఒక్క విద్యార్థి కొనసాగించాలని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.ఎస్.జ్యోతి తెలిపారు. విద్యార్థులు, అధ్యాపకులు తమతమ పరిసరాలలో ప్రతీ శనివారం ఒక గంట తమకు అనుకూలమైన సమయంలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం నిర్వహించాలని కోరారు. ఈసందర్భంగా ఎన్‌సీసీ ఎయిర్‌వింగ్ క్యాడేట్స్‌ను ఎన్‌సీసీ కళాశాల అధికారి అభినందించారు.

## కేయూ పీజీ నాల్గవ సెమిస్టర్ రివైజ్డ్ టైంటేబుల్ విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :*

విశ్వవిదానయలయ పీజీ రెండవ సంవత్సరం, రెండవ సెమిస్టర్ పరీక్షల రివైజ్డ్ టైం టేబుల్‌ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ బీఎస్‌ఎల్.సౌజన్య విడుదల చేశారు. జూలై 5వ తేదీన మొదటి పేపర్, 8వ తేదీన రెండవ పేపర్, 10వ తేదీన మూడవ పేపర్, 12న నాల్గవ పేపర్, 15న ఐదవ పేపర్, 18న ఆరవ పేపర్ ప్రతీరోజు మధ్యాహ్నం 2గంటల నుంచి 5గంటల మధ్య జరుగుతాయని టైం టేబుల్‌లో పేర్కొన్నారు.

# ఘనంగా తోట రమేష్ పదవి విరమణ సన్మాన సభ

నర్సంపేట, జూన్ 29, (ప్రభాతవార్త)

ప్రభుత్వ డిగ్రీ కళాశాల(అటానమస్) నర్సంపేటలో గణితశాస్త్ర లెక్చరర్ తోట రమేష్ పదవి విరమణ సన్మాన సభ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మల్లం నవీన్ అధ్యక్షతన శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశానికి కాకతీయ విశ్వవిద్యాలయ కార్యక్రమ శుభారంభం జ్యోతి ప్రజ్వలన మరియు ప్రార్థన గీతంతో చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ సమావేశంలో మాట్లాడుతూ మూడు దశాబ్దాలకు పైగా తోట రమేష్ చేసిన సేవలను కొనియాడారు మరియు వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమానికి విశిష్ట అతిథిగా కాకతీయ విశ్వవిద్యాలయం అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ తిరుమల దేవి హాజరైనారు. ఆమె మాట్లాడుతూ తోట రమేష్ తనకు గురువు అని చెప్పారు మరియు వారి గురు శిష్యుల జ్ఞాపకాలను నెమరువేశారు. తోట



రమేష్ మాట్లాడుతూ తన ఉద్యోగ ప్రయాణంలోని ముఖ్యమైన సంఘటనలు గుర్తు చేశారు. మూడు దశాబ్దాలకు పైగా తన విధి నిర్వహణలో సహాయం అందించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. కళాశాల స్టాఫ్ క్లబ్ తరఫున ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది తోట రమేష్ మరియు తోట అనితని శాలువా మరియు పూల దండలతో ఘనంగా సత్కరించారు మరియు సన్మాన పత్రాన్ని సమర్పించారు. కళాశాలలోని అన్ని విభాగాలు వారికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తోట రమేష్ బంధువులు మిత్రులు అధిక సంఖ్యలో వచ్చారు మరియు వారి గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పింగిళి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.చంద్రమౌళి, ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రాములు, ఆర్‌సిటిఏ సంఘం బాధ్యులు డాక్టర్ పులి సారంగపాణి, డాక్టర్ సత్యనారాయణ, కళాశాల సిపిడిసి సభ్యులు డాక్టర్ లెక్కల విద్యాసాగర్ రెడ్డి హాజరు అయ్యారు మరియు తోట రమేష్‌ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డాక్టర్ ఎ.శ్రీనాథ్, యల్. సత్యనారాయణ, డాక్టర్ బి.విష్ణు కుమార్, డాక్టర్ శివనాగ శ్రీను, డాక్టర్ బి.రమేష్, యం.సమ్మయ్య, డాక్టర్ లకన్ సింగ్, డాక్టర్ జి.ప్రసూన, డాక్టర్ టి.సుమతి, యం.నరేందర్, డాక్టర్ యం.శైలజ, పి త్యాగయ్య, డాక్టర్ బి రమేష్, వీరన్న, డాక్టర్ వి పూర్ణచందర్, డాక్టర్ ఆర్ కుమారస్వామి, బి.రమేష్, నాన్ టీచింగ్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# పదోవార్డులో కాల్వల మరమ్మత్తులు

నర్సంపేట, జూన్ 29, (ప్రభాతవార్త)



పట్టణంలోని సాయంత్రం కురిసిన వానకు పదో వార్డులోని నగర పంచాయతీ పక్కన గల్లిలో ఇండ్లలోనికి వెళ్తున్నా వాన నీటిని జేసీబితో కందకం కొట్టించి ఇండ్లను నీటమునగకుండా మరమ్మత్తు పనులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి పదవ డివిజన్ ఇంచార్జి మోటం రవికుమార్, శానిటైజేషన్ ఇన్‌స్పెక్టర్ నాగరాజు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# టెక్స్‌టైల్స్ పార్క్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి

## -ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

నర్సంపేట, జూన్ 29,(ప్రభాతవార్త)



టెక్స్‌టైల్స్ పార్క్ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష అన్నారు. కాకతీయ మెగా టెక్స్‌టైల్స్ పార్క్ ఏర్పాటు చేసి లక్షలాది మందికి ఉపాధి కల్పిస్తామని గత ప్రభుత్వం రైతుల వద్ద సేకరించిన వందల ఎకరాల భూమి నిరుపయోగంగా మారిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే పరిశ్రమలను నెలకొల్పి ఉపాధి కల్పించి నిర్వాషితులకు నిరుద్యోగ యువతకు తోడ్పాటు కల్పించాలని అఖిల భారత రైతు సమైక్య(ఏఐకేఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కేసీఆర్ ప్రభుత్వం సంగెం గీసుకొండ మండల పరిధిలోని సుమారు 1300 ఎకరాల రైతులు రెండు పంటలు పండించే భూమిని టెక్స్‌టైల్స్ పార్కు కోసమని రైతుల వద్ద నుంచి బలవంతంగా సేకరించి 8 సంవత్సరాలు పాలన కొనసాగించిన ఎలాంటి పరిశ్రమలు గాని ఉపాధి కల్పన గాని చేపట్టలేదని పైగా భూమి కోల్పోయిన రైతులు భూమిపై ఆధారపడి కూలీలు జీవనాధారం కోల్పోయారని భూ సేకరణ చట్టం సరిగ్గా అమలు చేయకుండా నిర్వాసితులను అనేక ఇబ్బందులకు గురి చేశారని ఇలాంటి పరిస్థితుల్లో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం తూర్పు మంత్రంగా ప్రచార ఆర్భాటం కోసం పర్యటనలు చేపట్టకుండా భూములు కోల్పోయిన నిర్వాసితులకు చట్టం ప్రకారం రావాల్సిన పరిహారం ఉపాధి నివాసం కల్పించి పరిశ్రమలకు ఉపయోగం లేని భూములను తిరిగి రైతులకే ఇవ్వాలని డిమాండ్ చేశారు. టెక్స్‌టైల్స్ పార్కు కోసం సేకరించిన భూముల చుట్టుపక్కల కొంతమంది దళారులు రైతులను మభ్యపెట్టి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసి రైతులను మోసం చేశారని అట్టి భూములను గుర్తించి తక్షణమే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని కోరారు.

# ఫలించిన ఏబిఎస్ఎఫ్ పోరాట ఫలితం

నర్సంపేట, జూన్ 29, (ప్రభాతవార్త)



ఫలించిన ఏబిఎస్ఎఫ్ పోరాట ఫలితం మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించి నందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు బీసీ సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్‌కి తెలంగాణ రాష్ట్ర జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల సెక్రటరీ సైదులుకి ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బోట్ల నరేష్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏబిఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బొట్ల నరేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలల, కళాశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ లేకపోవడం వలన జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో పర్యవేక్షణ లోపించి విద్యార్థులకు నాణ్యతమైన విద్యతో పాటు రుచికరమైన భోజనం అందలేకపోవడం వలన విద్యార్థులు ఇబ్బంది పడుతూ విద్యను అభ్యసిస్తున్నారని ఏబిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో 03.09.2022రోజున మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల హైదరాబాద్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి అనంతరం అప్పటి బీసీ సంక్షేమ ప్రిన్సిపాల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం(ఐఎఎస్)కి మరియు గురుకులాల కార్యదర్శి మల్లయ్య బట్టుకి వినతిపత్రం అందజేశారు. అట్టి సమస్యపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం స్పందించి రాష్ట్రవ్యాప్తంగా అన్ని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల కళాశాల పాఠశాలలో రెగ్యులర్ ప్రిన్సిపాల్ నియమించినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్‌కి, మహాత్మ జ్యోతిరావుపూలే గురుకులాల కార్యదర్శి సైదులుకి, ఏబిఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ పక్షాన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, భూషణ్ పటేల్, రాజు, కృష్ణ, రవీందర్, సురేష్, గోపి, మోహన్, బాబు తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ తండాలో పౌరహక్కుల దినోత్సవం

నెక్కొండ, జూన్ 29, (ప్రభాతవార్త)



మండలంలోని నెక్కొండతండా గ్రామపంచాయతీలో పౌరహక్కుల దినోత్సవం పౌరహక్కులను సద్వినియోగ పరుచుకోవాలని రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ హెచ్ నరేందర్ అన్నారు. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆర్ఐ నరేందర్ హాజరై మాట్లాడుతూ ప్రజల ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలని, పౌర హక్కులతో పాటు బాధ్యతలు తెలుసుకోవాలని పౌరహక్కుల పట్ల అధికారులు బాధ్యతగా, జవాబుదారీగా ఉండాలన్నారు. అనంతరం పౌరహక్కుల ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్‌వాసంతి, ఏపీఎం శ్రీనివాస్, ఏఈవో వసంత, హెచ్‌డబ్ల్యూవో రాజేంద్రప్రసాద్, ఏడబ్ల్యూటీ సరస్వతి, పంచాయతీ సెక్రటరీ మహమ్మద్, వరంగల్ జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మాంకాల యాదగిరి, గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరయ్యారు.

# సీజనల్ వ్యాధులపై జాగ్రత్తలు పాటించాలి

దుగ్గొండి, జూన్ 29, (ప్రభాతవార్త)



ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులపై ప్రజలు తగు జాగ్రత్తలు పాటించాలని ప్రాథమిక వైద్యాధికారి కిరణ్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు సీజనల్ వ్యాధులపై తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. మన చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీళ్ల త్రాగి అనారోగ్యాల భారిన పడవద్దన్నారు. కాచి వడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టు ఉన్న గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరప్రాంతాల్లో పగిలిన పెంకులు, టైరుముక్కలు, కొబ్బరిచిప్పలను లేకుండా చూసుకోవాలన్నారు. దోమలు రాకుండా దోమతెరలు వాడాలన్నారు. గ్రామాల్లో సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్స్‌లను వెంటనే విడుదల చేయాలి

నర్సంపేట, జూన్ 29, (ప్రభాతవార్త)



పెండింగ్ స్కాలర్షిప్స్‌లను వెంటనే విడుదల చేయాలని జిల్లా అధ్యక్షుడు దిడ్డి పార్థసారథి అన్నారు. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న 7వేల పై చిలుకు కోట్లు స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు వెంటనే విడుదల చేయాలని, నిధులు ఇవ్వకపోవడం ద్వారా విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. తమ కోర్సు పూర్తి చేసిన కూడా వారి సర్టిఫికెట్లు మరియు ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న వారికి ఇబ్బందికరంగా మారిందన్నారు. కావున ఇట్టి విషయంలో విద్యార్థులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలని జిల్లా అధ్యక్షులు దిడ్డి పార్థసారది కోరారు.

# ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి నెల రోజులైనా పట్టించుకోని ట్రాన్స్కో అధికారులు

నల్లబెల్లి, జూన్ 29, (ప్రభాతవార్త)



గత నెల రోజుల కాలంగా లెంకాలపల్లి, అనుములపల్లి రైతులు పంటచేలకు కరెంటు సప్లై చేసే ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోయి ఇబ్బందులు పడుతూ విద్యుత్ అధికారులకు ఫిర్యాదు చేసి 20 రోజులు గడుస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆ గ్రామానికి చెందిన సన్న కారు రైతు మాజీ వార్డు మెంబర్ మామిండ్ల ఓదేలు విద్యుత్ అధికారుల పనితీరుపై మండిపడ్డారు. లెంకాలపల్లి హెల్పర్ లైన్మెన్‌లకు ఫిర్యాదు చేస్తే ఇంత వరకు స్పందన లేదన్నారు. ఈ సారి వరుణదేవుడు కరుణించక నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నామని బావులు బోర్ల క్రింద మిరప నారు పోసే సమయం ఆసన్నమైందన్న విద్యుత్ అధికారులు అయినా ఏఈడీఈలు స్పందించి వెంటనే ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిచో మా ప్రాంత రైతులతో నల్లబెల్లి మండల సబ్ స్టేషన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు.

# ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలి

భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త




ప్రవేట్ పాఠశాలల్లో ఫీజులను నియంత్రించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోతుకు ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. పట్టణంలోని కోమురయ్య భవన్‌లో శనివారం ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకుల సమావేశం జరిగింది. ఈసందర్బంగా సోతుకు ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ ప్రవేట్, కార్పోరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని కోరారు. ఈ ఏడాది ఒక్కో తరగతికి ఫీజును 4 వేల చొప్పున పెంచటం జరిగిందని, పేరెంట్స్ కమిటీ తీర్మాణం లేకుండా విద్యా శాఖ అధికారులకు తెలియపరచకుండా విచ్చల విడిగా ఎల్‌కేజి నుండి పదవ తరగతి వరకు ఫీజులను పెంచటం జరిగిందన్నారు. అంతే కాకుండా ప్రతి ప్రవేట్ పాఠశాలల్లో విద్యార్థులకు సంబందించిన పాఠ్య పుస్తకాలను అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారని ఆరోపించారు. ఈ విషయంలో విద్యా శాఖ అధికారులు స్పందించి సంబందిత ప్రవేట్ పాఠశాలల యాజమాన్యాలపై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరేళ్ల జోసఫ్, మాతంగి దిలిప్, ఇందరపు అరవింద్, కళ్యాణ్, రక్షిత, స్వరూప తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ అధికారికి సన్మానం

భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ఇల్లందు క్లబ్‌లో బీజేపీ కుటుంబ సభ్యులు, సింగరేణి కార్మిక నాయకుడు నరేడ్ల సరోత్తమ్‌రెడ్డి ఉద్యోగ విరమణ చేయగా వారి కుటుంబాన్ని బీజేపీ నాయకులు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంకు బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి చందుపట్ల కీర్తిరెడ్డి, జిల్లా అద్యక్షులు ఏడునూతుల నిషీదర్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెన్నంపల్లి పాపయ్య, నాయకులు చదువు రాంచంద్రారెడ్డి, కన్నం యుగదీశ్వర్, బీఎంఎస్ బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ తదితరులు శాలువా కప్పి సన్మానం చేసి ఆయన చేసిన సేవలను కొనియాడారు.

## విధాన నిర్ణయాల్లో సాంఖ్యాక శాస్త్రందే ప్రధాన భూమిక

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 ప్రభాతవార్త :




ఏ దేశంలోనైనా విధాన నిర్ణయాలలో స్టాటిస్టిక్స్ దే ప్రధాన భూమిక అని కేయూ రిజిస్ట్రార్ పి.మల్లారెడ్డి అన్నారు. విశ్వవిద్యాలయ స్టాటిస్టిక్స్ విభాగ అధిపతి డాక్టర్ జె.శ్రీనివాస్ అధ్యక్షతన విభాగ సెమినార్‌హాల్‌లో జూలై 29వ తేదీన భారతదేశ ఆధునిక గణాంకాల పితామహుడు ఆచార్య ప్రసన్న చంద్ర మహాలనోబిస్ జయంతి సందర్భంగా నిర్వహించిన జాతీయ స్టాటిస్టిక్స్ డే కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై ఆచార్య ప్రసన్న చంద్ర మహాలనోబిస్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాలులర్పించి విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఆయన దేశానికి అందించిన సేవలను గుర్తించారు. మరొక అతిథిగా హాజరైన క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్ మాట్లాడుతూ గణితంతో ముడిపడి ఉన్న గణాంక శాస్త్రం ఇతర శాస్త్రాలలో కూడా భాగమైందన్నారు. కార్యక్రమంలో సహాయ రిజిస్టర్ డా.కోలా శంకర్‌తోపాటు విభాగ పార్ట్‌టైం అధ్యాపకులు కళ్యాణి, గాయత్రి, హరికృష్ణ, సిబ్బంది సతీష్, అయిలయ్య పాల్గొన్నారు.

## డిజిపిని మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ సీపీ

వరంగల్,ప్రభాతవార్త:

రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీస్ బందోబస్త్ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు శనివారం ఉదయం హన్మకొండ పోలీస్ గెస్ట్ హౌస్‌కు చేరుకున్న పోలీస్ డిజిపి రవి గుప్తాకు వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా స్వాగతం పలికి పుష్పాగుచ్చాలను అందజేశారు. అనంతరం డిజిపికి సాయుధ పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. డిజిపిని కల్సిన వారిలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ జితేందర్ రెడ్డి, హనుమకొండ ఏసీపీ దేవేందర్ రెడ్డి ఉన్నారు.

## సీఎంరేవంత్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

వరంగల్,ప్రభాతవార్త:



హైదరాబాద్ నుండి వరంగల్ గీసుకొండ మండల పరిధిలోని కాకతీయ మెగా టెక్స్టైల్ పార్కుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా నేరుగా శనివారం మధ్యాహ్నం 1:15 గంటలకు చేరుకోగా హెలికాప్టర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోపాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహలు చేరుకోగా టెక్స్టైల్ పార్కు హెలిప్యాడ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ, రాష్ట్ర పంచాయతీరాజ్, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క), చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, డిజిపి రవి గుప్తా, ప్రభుత్వ విఫ్ రాంచంద్రు నాయక్, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, ఎంపీ కడియం కావ్య, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, రేవురి ప్రకాష్ రెడ్డి, మురళి నాయక్, యశస్విని మామిడాల, మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి తదితరులు పుష్పగుచ్చాలను అందించి ఘనంగా స్వాగతం పలికారు. టెక్స్టైల్ పార్కు వద్ద వన మహోత్సవం లోగోను మంత్రులు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. టెక్స్టైల్ పార్క్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా మొక్కను నాటి నీళ్ల పోశారు. ఈ సందర్భంగా టెక్స్టైల్ పార్కుకు సంబంధించిన వివరాలైన ఇప్పటివరకు ఎన్ని కంపెనీలు వచ్చాయి, ఎంత మందికి ఉపాధి లభిస్తుందనే వివరాలతో పాటు టెక్స్టైల్ పార్కుకు సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులు సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. టెక్స్టైల్ పార్కుకు సంబంధించిన పవర్ పాయింట్ ప్రజంటేషన్, ఫోటో ఎగ్జిబిషన్‌ను సీఎం పరిశీలించారు. టెక్స్టైల్ పార్కు పరిశీలన అనంతరం రోడ్డు మార్గంలో ప్రత్యేక కాన్వాయ్‌లో వరంగల్‌లో నిర్మిస్తున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ముఖ్యమంత్రి సందర్శించి అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.

## అరెస్ట్ అయిన వారిని పరామర్శించిన కుడా మాజీ చైర్మన్

వరంగల్,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్వీ ఆధ్వరనంయలో సీఎం పర్యటనను అడ్డుకుంటామని చెప్పిన విద్యాఇర్థన ఉద్యమకారులను శనివారం హనుమకొండలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసినటువంటి వారిని కుడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి వివిధ స్టేషన్‌లు పర్యటించి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కోఆర్డినేటర్ పులి రజనీకాంత్, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, 29వ డివిజన్ అధ్యక్షులు సదాంత్, సీనియర్ నాయకులు పరశురాం, పోలపల్లి రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

జయశంకర్ వార్త
జయశంకర్ భూపాలపల్లి, భూపాలపల్లి రూరల్, మల్హర్‌రావు, రేగొండ

## సర్వేల్లి నర్సయ్యకు ఘనంగా సన్మానం

భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త



భూపాలపల్లి ఏరియాలోని సింగరేణి పర్చేస్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేసిన ఆఫీస్ అటెండెంట్ సర్వేల్లి నర్సయ్య ఉద్యోగ విరమణ చేయగా సింగరేణి అధికారులు ఘనంగా సన్మానం చేశారు. జీఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఉద్యోగ విరమణ చేసిన నర్సయ్యకు ఏరియా జనరల్ మేనేజర్ సయ్యద్ హభీబ్‌హుస్సేన్ శాలువా కప్పి బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, ఏజిఎం జోతి, డిజిఎం రాజారావు, విశ్వనాథ్, మల్లిఖార్జున్, జి రాజు తదితరులు పాల్గొన్నారు.

## టీబీజీకేఎస్ నుండి ఐఎన్‌టియుసిలో త్వరలో చేరిక

భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త



టీబీజీకేఎస్ సెంట్రల్ కమిటీ నాయకులు బత్తుల వెంకటేశ్వర్లు త్వరలో ఐఎన్‌టియుసిలో చేరనున్నారు. గత 15 ఏళ్లుగా టీబీజీకేఎస్‌లో పలు పదవులు నిర్వహించి కార్మికులకు ఎనలేని సేవలు చేసిన బత్తుల వెంకటేశ్వర్లు కార్మికులకు మరింత సేవ చేయటం కోసం ఐఎన్‌టియుసిలో చేరాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. భూపాలపల్లి నియోజక వర్గ ప్రధాత గండ్ర సత్యనారాయణరావు, ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య సమక్షంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అవార్డు గ్రహిత బత్తుల వెంకటేశ్వర్లు చేరనున్నట్లు శనివారం ప్రకటించారు.

## ప్రధానమంత్రి జీవనజ్యోతి బీమా యోజన చెక్కుల పంపిణీ

ప్రభాతవార్త ఎల్కతుర్తి:

మండల కేంద్రంలో ఉన్న కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీపతి రవీందర్ గౌడ్ మాట్లాడుతూ.. ఖాతాదారులకు బీమా మొత్తం ఆరు లక్షలు ఒక్కొక్కరికి రెండు లక్షల చొప్పున గునిగంటి సరిత దండపెల్లి, అయిలబోయిన లతా మాణిక్యపూర్, లోల్లెటి శ్రీలత చింతలపల్లి లకు సూసైటి బ్యాంచ్ చైర్మణ్ రవీందర్ గౌడ్, మేనేజర్ స్రవంతి చేతుల మీదుగా అందజేశారు. బ్యాంక్ మేనేజర్ స్రవంతి మాట్లాడుతూ.. రూ.465 చెల్లించి బీమా సౌకర్యం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ మోడెం ప్రవీణ్, సొసైటీ వైస్ చైర్మన్ శేషగిరి, లింగమూర్తి, బ్యాంకు ఉద్యోగులు పాల్గొన్నారు.



# పిల్లవాడికి అంగన్వాడి టీచర్లు అమ్మలా ఉండాలి

**-ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి**

మరిపెడ,జూన్29,ప్రభాతవార్త



అంగన్వాడి కేంద్రాలకు వచ్చేటువంటి పిల్లల పట్ల అంగన్వాడి టీచర్లు అమ్మగా మారి పిల్లల సర్వతో ముఖాభివృద్ధి కోసం నిరంతరం కృషిచేయాలని ఐసిడిఎస్ మరిపెడ సూపర్‌వైజర్ వి.రాజ్యలక్ష్మి అన్నారు. శనివారం ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి కే.శిరీష ఆధ్వర్యంలో ఎస్సి కమ్యూనిటి హాలులో ఈసిసిఈడేలో భాగంగా మూడు రోజుల(27,28,29) పాటు అంగన్వాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె వారు మాట్లాడుతూ పిల్లల్లో భాషాభివృద్ధి, భావోద్వేగ, సృజనాత్మకత, ప్రకృతి సందర్శన, కథలు, ఆటపాటలు మొదలగు విషయాల పట్ల అంగన్వాడి టీచర్లకు అవగాహన కలిగి ఉండాలన్నారు. పిల్లల కదలికలను ఎప్పటికప్పుడు గ్రహిస్తూ అంగన్వాడి టీచర్లు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇకనుండి అంగన్వాడి కేంద్రంలోను ప్రీ ప్రైమరి స్కూలుగా ప్రభుత్వం మార్చడం జరిగిందన్నారు. అందుకు అనుగుణంగా టీచర్లు నూతన సిలబస్‌పై అవగాహన కల్పించుకోవాలన్నారు. పిల్లలకు ఆటపాటలతో పాటు చదువుపట్ల ఆసక్తి చూపే విధంగా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు జి.రాణి, ఎం.శ్రీలత, మండల అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## పై అధికారుల నిర్లక్ష్యానికి బలైన పంచాయతీ కార్యదర్శి

**-సస్పెండ్ చేయడం పట్ల ప్రజాసంఘాల ఆగ్రహం**

**-బాధ్యులపై చర్యలు తీసుకోవాలి**

**-కార్యదర్శిని విదుల్లోకి తీసుకోవాలని ప్రజాసంఘాల డిమాండ్**

కురవి,జూన్29,ప్రభాతవార్త




జిల్లాలో అధికారుల నిర్లక్ష్యానికి సామాన్య పంచాయతీ కార్యదర్శి రమేష్ బలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే గతంలో కురవి మాజీ సర్పంచ్ బలపాల సమీపంలో 60ఏకరాల్లో వెంచర్ వేయగా ఇది ప్రభుత్వానికి విరుద్ధమని ఇట్టి విషయాన్ని సంబందిత ఉన్నతాకారులకు తెలియజేశాడు. వారు వెంచర్ యజమానితో కుమ్మక్కై వెంచర్‌కు పర్మిషన్ ఇచ్చారు. తీరా ఇప్పుడు అట్టి భూమికి పర్మిషన్ ఎలా ఇస్తావని పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేశారు. గతంలో ఇదే అధికారులు వెంచర్‌కు పర్మిషన్ ఇచ్చి ఇప్పుడు ఎలా ఇస్తారని పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహిస్తూ సస్పెండ్ చేయించడం ఎంతవరకు సమంజసం అని పలువురు చర్చించుకుంటున్నారు. పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేసి 18నెలలు అవుతున్నా అతన్ని విదుల్లోకి తీసుకుంటామని చెప్పడమే తప్పా తీసుకోవడంలేదు. వెంచర్‌లో ఉన్న నాటి ప్రజాప్రతినిధులను ఒదిలేసి పంచాయతీ కార్యదర్శిని సస్పెండ్ చేయడంపై పలు ప్రజాసంఘాల నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇట్టి సంఘటనపై పూర్తిగా విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని పంచాయతీ కార్యదర్శిని విదుల్లోకి తీసుకోవాలని ప్రజాసంఘాల నాయకులు కిషన్‌నాయక్ తదితరులు డిమాండ్ చేస్తున్నారు.

## నిబందనలను గాలికొదిలేసిన అధికారులు

మరిపెడ,జూన్29,ప్రభాతవార్త



ఉపాధ్యాయుల బదిలీ నియామకాలలో అధికారులు నిబందనలను గాలికొదిలేశారని టిఎస్ యుటిఎఫ్ మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు జి.గోవర్ధన్, సిహెచ్ ప్రభాకర్‌రావులు ఆరోపించారు. శనివారం వారు మాట్లాడుతూ ఎట్టకేలకు చుక్క తెగిపడ్డట్లు ట్రాన్స్‌ఫర్‌లు కొన్ని ఏండ్ల తర్వాత ప్రమోషన్లు జరిగినట్లు తెలిపారు. ఈ క్రమంలో స్కూల్ అసిస్టెంట్ ప్రమోషన్లలో మహబూబాబాద్ జిల్లాలో దళిత మహిళలకు అన్యాయం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అడక్వసిని రోస్టర్ పాయింట్ల ఆధారంగా చేసుకొని సీనియారిటి లిస్టు ప్రకటించడం జరిగిందన్నారు. అందులో రిజర్వేషన్లకు అనుగుణంగా దళిత మహిళా ఉపాద్యాయురాళ్లకి దక్కాల్సిన ప్రమోషన్‌లు దక్కకుండా పోయాయని విమర్శించారు. దీంతో వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారన్నారు. జిల్లా డిఈవో కార్యాలయంలో జరిగిన నిర్లక్ష్యం కారణంగా 8మంది మహిళా ఉపాద్యాయురాళ్లకు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి జరిగిన తప్పిదాన్ని సరిదిద్దుకుంటూ ప్రమోషన్‌లు కోల్పోయిన ఎస్సి మహిళా ఉపాద్యాయులకు ప్రమోషన్‌లు కల్పించాలని టిఎస్ యుటిఎఫ్ మరిపెడ మండలశాఖ ద్వారా డిమాండ్ చేస్తున్నామన్నారు. లేనియెడల పలు ప్రజాసంఘాలు, సామాజిక సంఘాల ఆధ్వర్యంలో వారికి న్యాయం జరిగేంతవరకు పోరాడుతామని హెచ్చరించారు.

## ప్రభుత్వ విద్యార్థులకు పెన్నులు,నోట్‌బుక్స్ పంపిణీ

కురవి,జూన్29,ప్రభాతవార్త

మండలంలోని జిల్లాపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు ఒ యువకుడు బానోత్ భానుప్రకాస్ స్వచ్చందంగా పెన్నులు, నోట్‌బుక్స్ పంపిణీ చేశారు. ఈ మేరకు శనివారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజి వార్డు సభ్యులు బానోత్ లక్ష్మణ్‌నాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భానుప్రకాష్ మాట్లాడుతూ మా నాన్న లక్ష్మణ్‌నాయక్ ఎన్నో స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహించారని ఆయన బాటలోనే తన కొడుకుగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానని అన్నారు. పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు ఎంతో కృషిచేస్తున్నారని కార్పోరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ధైద భద్రయ్య, ప్రధానోపాధ్యాయులు ఎం.డి వాహిద్, ఉపాధ్యాయ బృందం ఉప్పలయ్య, వెంకటేశ్వర్లు, వెంకన్న, విజయరాజు, నర్సింహచారి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## గుడుంబా స్థావరాలపై దాడులు

మహబూబాబాద్,జూన్29,ప్రభాతవార్త



జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్‌కేకన్ ఆదేశాల మేరకు శనివారం భజనతండాలో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు. 20లీటర్ల గుడుంబా, 60కిలోల నల్లబెల్లం, 1120లీటర్ల బెల్లం పానకాన్ని ద్వంసం చేసినట్లు డిసిఆర్‌బి సిఐ సత్యనారాయణ తెలిపారు. గుడుంబా కాచినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గుడుంబా కాసేవారి వివరాలను తెలియజేయాలని సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు. ఈ దాడుల్లో ఎస్సై మురళి, రూరల్ ఎస్సై దీపిక, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పండ్లతోటల సాగుతో ఎంతో మేలు

**-తక్కువ పెట్టుబడితో ఎక్కువ రాబడులు**

**-జిల్లా ఉద్యానవన,పట్టుపరిశ్రమ శాఖ అధికారి**

మహబూబాబాద్ నెహ్రూసెంటర్,జూన్29,ప్రభాతవార్త



జిల్లాలో పండ్లతోటల సాగు ఎంతో లాభదాయమని జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ జిల్లాలో పండ్లతొటలకు అనువైన వాతావరణ పరిస్థితులు ఉన్నాయని, మార్కెట్ డిమాండ్‌ను బట్టి సీతాఫలం, నేరేడు, పనస, జామ, నిమ్మ, అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్, అవకాడో, పాసిన్‌ఫ్రూట్, మామిడిలో నూతన రకాలైన పండువారి మామిడి, దశేరి, కేసరి, హిమాయత్ తదితర వాటికి డిమాండ్ ఉన్నట్లు తెలిపారు. జిల్లాలోని రైతులు ఈ సాగుపై ప్రత్యేక శ్రద్ధచూపి అధిక లాభాలు పొందాలని ఆకాంక్షించారు. ఈ శాఖ తరుపున మల్చింగ్, బిందు సేద్యం వంటి వాటి రాయితీలపై ప్రొత్సహకాలు కలవని అన్నారు.

## గ్రామాల్లో బిజి బిజిగా రైతులు

**-చిరుజల్లులతో సెద్యం మొదలుపెట్టిన రైతులు**

**-చెరువులు నిండక ఇక్కట్లు**

మహబూబాబాద్ రూరల్,జూన్29,ప్రభాతవార్త

జిల్లాలోని రైతులు వ్యవసాయ పనుల్లో బిజిబిజిగా ఉన్నారు. గత రెండు,మూడు రోజుల నుండి చిరుజల్లులు పడడంతో రైతన్నలు సేద్యం మొదలు పెట్టారు. కొందరు రైతులు ఇప్పటికే పత్తి విత్తనాలు నాటడం, వరి నార్లు పోసి నీటి వసతికై ఎదురు చూస్తున్నారు. భారీ వర్షాలు ఎప్పుడు పడుతాయో గ్రామాల్లోని చెరువులు ఎప్పుడు నిండుతాయోనని రైతులు వరుణ దేవున్ని వేడుకుంటున్నారు. ఆయకట్టు రైతులు మినహా మిగిలిన రైతులు సరైన వర్షాలు పడకపోవడంతో కొంతమేర నిరాశతో ఉన్నారు. ఇప్పటికే రైతులు పశువులను కొనుగోలు చేసుకోవడం, విత్తనాలు తెచ్చుకోవడం, మందుబస్తాలు తదితర అన్ని సిద్ధం చేసుకొని భారీ వర్షాల కోసం ఎదురుచూస్తున్నారు.

## కిషన్‌నాయక్ ఉపాద్యాయులకు స్పూర్తిదాయకం

**-ప్రభుత్వ ఉద్యోగులకు పదవి విరమణ తప్పనిసరి**

మహబూబాబాద్,జూన్29,ప్రభాతవార్త

మున్సిపాలిటి పరిధిలోని జమాండ్లపల్లి పాఠశాలలో పనిచేస్తున్న ప్రధానోపాద్యాయుడు గుగులోతు కిషన్‌నాయక్ శనివారం పదవీ విరమణ పొందారు. ఈ మేరకు ఎంపిపిఎస్, జెడ్పిహెచ్‌ఎస్ పాఠశాలల ఆధ్వర్యంలో హెచ్.ఎం వెంకటేశ్వర్లు అధ్యక్షతన పదవీ విరమణ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌నాయక్ దంపతులను ఘనంగా శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కిషన్‌నాయక్ ప్రభుత్వ ఉపాద్యాయునిగా పనిచేస్తూ మరోవైపు సామాజిక సేవలు చేస్తూ విద్యార్థుల విద్య అభివృద్ధితో పాటు పేదలకు, అనాధలకు సహాయ సహకారాలు అందిస్తూ ఎందరికో ఆదర్శంగా నిలిచాడన్నారు. తన విద్యార్థులు ప్రస్తుతం అనేకమంది ఉన్నతస్థాయిలో ఉన్నారని కొనియాడారు. అంబేద్కర్, పూలే, కోమురంభీం స్పూర్తితో సామాజిక పోరాటాలు నిర్వహించి ఎందరో ఉపాద్యాయులకు స్పూర్తిదాయకంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఈవో రామారావు, ఎఎస్‌వో సంతోష్, వెంకట్రాములు, శ్రీరాములు, నెహ్రూ, పూల్‌చంద్, వెంకటేశ్వర్లు, విష్ణువర్ధన్, ఉపాద్యాయ బృందం మహేష్, ప్రభావతిదేవి, సరిత, మంజుల, వెంకటేశ్వర్లు, బ్రహ్మం, సైదుల్‌రెడ్డి, మధుసూదనాచారి, పాఠశాల కమిటీ చైర్మన్ విజయ, బందుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.



## సాయిచంద్ వర్ధంతి వేడుక

నెల్లికుదురు, జూన్ 29, (ప్రభాతవార్త



తన పాటలు,నృత్యప్రదర్శనతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తెలంగాణ ఉద్యమంలో ప్రజల్లో ఉద్యమస్ఫూర్తి పెంపొందించిన ఘనత కీ.శే వేద సాయిచంద్‌కే దుక్కుతుందని మాలమహానాడు రాష్ట్ర నాయకులు దాసరి ప్రకాష్,జిల్లా నాయకులు మాదిరి ప్రశాంత్ అన్నారు.శనివారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో మాలమహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మాలమహానాడు ముద్దుబిడ్డ కీ.శే వేద సాయిచంద్ ప్రథమ వర్ధంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బింగి సురేందర్,బహుజన నాయకులు వంగాల ఈశ్వర్,తుళ్ళ వివేక్,జిలుకర శ్రీధర్,గార అనీల్,గార అమీన్,గార వరుణ్,ఎచ్ అశోక్‌లతోపాటు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడుంబా స్థావరాలపై పోలీసుల దాడులు

ఇనుగుర్తి,జూన్ 29, (ప్రభాతవార్త



మండలంలోని పలుతండాల్లో గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు నిర్వహించారు.శనివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎస్సై ఇన్‌స్పెక్టర్ బాలాజీ వరప్రసాద్,ఐటి కోర్ ఎస్సై జితేందర్,కేసముద్రం 2వ ఎస్సై రాజయ్యలు మండలంలోని కోమటిపల్లి శివారు తారాసింగ్ తండ,రేకుల తండ జిపి పరిధిలో గుడుంబా స్థావరాలపై దాడులు నిర్వహించి 3వందల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 50కేజిల నల్లబెల్లం,50లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని నలుగురిపై కేసునమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

## మృతుని భౌతికాయానికి నివాళి : ఎమ్మెల్యే



ఇనుగుర్తి,జూన్ 29, (ప్రభాతవార్త

మండలంలోని అయ్యగారిపల్లి గ్రామానికి చెందిన మండల కాంగ్రెస్ అధికార ప్రతినిధి మలిశెట్టి శ్యామ్ తండ్రి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మలిశెట్టి సోమయ్య (60) శనివారం ఆకాల మృతి చెందగా,మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ మృతుని భౌతికాయానికి నివాళ్ళర్పించి,కుటుంబాన్ని అండగా పార్టీ ఉంటుందని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట డిసిసి అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్,బైరు అశోక్‌గౌడ్,చిన్నాల కట్టయ్య,మామిడి జనార్ధన్,తమ్మడపల్లి సతీష్,జిల్లా నాయకులు మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 4న మండల సర్వసభ్య సమావేశం

నర్సింహులపేట,జూన్ 29, (ప్రభాతవార్త

జులై 4న మండల సర్వసభ్య సమావేశంను స్థానిక ఎంపిపి టేకుల సుశీల అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ శ్రీనివాస్ తెలిపారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ...సమావేశానికి వివిధ శాఖల అధికారులు అన్ని వివరాలతో కూడిన సమాచారంతో హాజరుకావాలని సూచించారు.

## కళాశాలల్లో మధ్యాహ్నం భోజనం కల్పించాలి

తొర్రూరు,జూన్ 29,(ప్రభాతవార్త




రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనం,ఫ్రీ నోట్స్ బుక్స్ పంపిణీ చేయాలని కోరిన ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నారాయణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.శుక్రవారం పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఆత్మీ సమ్మేళనంలో నారాయణ మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,బీసీ మరియు మైనార్టీ విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్నారని,వారికి సరైన వసతులు ప్రభుత్వ కళాశాలలో కల్పించి మధ్యాహ్నం భోజనము,ఫ్రీ నోట్స్ అందించడం వలన బడుగు బలహీన వర్గాల తల్లిదండ్రుల పిల్లలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ జూనియర్ కళాశాల మౌలిక వసతులు,కళాశాల బిల్డింగులకు వైట్ పెయింట్,మైనర్ రిపేర్‌కు సంబంధించిన బిల్లులను కేటాయించి కళాశాలలో పురోభివృద్ధికి సహకరించాలని కోరారు.కళాశాలకు కేటాయించే క్వాటర్లీ బడ్జెట్‌ను కేటాయింపులను రెట్టింపు చేయాలని కోరారు. రాష్ట్ర సెక్రటరీ గంటి రవి,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ పోడేటి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధికి సహకరించాలి

తొర్రూరు,జూన్ 29,(ప్రభాతవార్త



తొర్రూరు మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ శాంతి కుమార్,టౌన్ ప్లానింగ్ రీజనల్ డైరెక్టర్ ప్రసాద్ అన్నారు.శుక్రవారం మెయిన్ రోడ్ పై నిర్మిస్తున్న కాల్వపనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపల్ రోడ్‌లో అటు 50 ఫీట్లు ఇటు 50 ఫీట్లు కాల్వ నిర్మాణ కొలతలు పరిశీలించడం జరిగిందన్నారు.పాలకేంద్రం నుండి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వరకు 50 ఫీట్ల మీదనే నిర్మాణం చేపడుతున్నామని ఎవరు కూడా వదంతులునమ్మవద్దని పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.ఒక దగ్గర 48 ఫీట్లు ఒక దగ్గర 50 ఫీట్లు నిర్మాణం చేవడుతున్నట్లు ఫిర్యాదులు అందినందున కొలతలు తీసుకోవడం జరిగిందని అన్నారు.పట్టణ ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని పట్టణ ప్రజలందరూ పట్టణాభివృద్ధికి భాగస్వామ్యులు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్,టౌన్ ప్లానింగ్ అధికారి ఖురేషి,కా ంట్రాక్టర్ చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేయూ విభాగాలలో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం

ఎడ్యుకేషన్ కేయూ, జూన్ 28 (ప్రభాతవార్త :

రిజిస్ట్రార్ ఆచార్య పి.మల్లారెడ్డి జారీచేసిన సర్క్యులర్ మేరకు విశ్వవిద్యాలయంలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల, చరిత్ర విభాగం, యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలతోపాటు పలు విభాగాలు, కళాశాలలు, క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.సదానందం, బోధనా బోధనేతర సిబ్బంది, వ ఇద్యార్థులు చరిత్ర విభాగంలో విభాగ అధిపతి డాక్టర్ సిహెచ్. రాజ్‌కుమార్, బోధనా సిబ్బంది, విద్యార్థులు పాల్గొని పిచ్చి మొక్కలు, ప్లాస్టిక్, వేస్ట్ మెటీరియల్‌ను ఎండిపోయి పడిపోయిన దుంగలు, చెట్లు సేకరించారు. ప్రతీ శనివారం తమకు అనుకూలంగా ఉన్న ఒకగంట సమయాన్ని క్లీన్ అండ్ గ్రీన్ కొరకు వెచ్చించాలని రిజిస్ట్రార్

# తొర్రూరు వార్త

## గ్రామాలలో సమస్యల పరిష్కారానికి కృషి

తొర్రూరు,జూన్ 29,(ప్రభాతవార్త

మండలంలోని పలు గ్రామాలలో స్థానికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ అన్నారు.శనివారం మండలంలోని అమర్‌సింగ్ తండాలో గ్రామ కాంగ్రెస్ నాయకులతో కలిసి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి,ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు మండలంలోని వివిధ గ్రామాలను సందర్శించి ప్రజల సమస్యలను తెలుసుకొని అధికారులతో మాట్లాడి పరిష్కారం చేస్తున్నామన్నారు.పెన్షన్లు స్థానికంగా ఇచ్చే విధంగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు హపావత్ గోపి నాయక్,మాజీ ఎంపీటీసీ జాటోత్ నాను,మాజీ సర్పంచ్ హపావత్ సురేష్ నాయక్,మండల యూత్ నాయకులు హపావత్ సురేందర్ నాయక్,జాటోత్ బిచ్చ భూక్యా,రమేష్,మోహన్,జాటోత్ సుందర్,జాటోత్ దంజి,మంజి,ఖాను,శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

## హాస్టల్‌ను తహశీల్దార్ సందర్శన

నర్సింహులపేట, జూన్ 29, (ప్రభాతవార్త



మండల కేంద్రంలోని బిసి హాస్టల్‌ను స్థానిక తహశీల్దార్ నాగరాజు శనివారం ఆకస్మీకంగా సందర్శించి హస్టల్‌లోని వసతులను,విద్యార్థుల హాజరును పరిశీలించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ..జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు హస్టల్ సందర్శించి హస్టల్ వసతులను,విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.ప్రతి రోజు మెనుప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని వార్డెన్‌కు సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ రాజు,సిబ్బంది మల్లయ్య,మహేష్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.

## హైస్కూల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలి:ఎస్ఎఫ్ఐ

నెక్కొండ, జూన్ 29, (ప్రభాతవార్త

నెక్కొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను శనివారం ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వినోద్ కుమార్ మాట్లాడుతూ హైస్కూల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యార్థులకు నాణ్యమైన భోజనంలో బియ్యం సరిగా కావడం లేదని,ఆ బియ్యంతో అన్నం సరిగ్గా ఉడకడం లేదని అన్నారు.అలాగే విద్యార్థులు ఆ హైస్కూల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.దాంతోపాటు ఆ స్కూల్లో స్వీపర్ లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.కాగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్వీపర్‌ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ కూడా విద్యార్థుల పక్షాన ఏ మాత్రం కన్ను చూపడం లేదని అన్నారు.అదేవిధంగా తక్షణమే విద్యాశాఖ మంత్రిని కేటాయించాలని ఆయన కోరారు.లేని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు రుషిక్, దేవేందర్, కళ్యాణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



నేరాలు-దారుణాలు

# భారీగా గంజాయి పట్టివేత నింధితుడు అరెస్టు

## 16 కేజీల గంజాయి స్వాధీనం

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదు

## ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గితే

ఏటూర్‌నాగారం, జూన్ 29, (ప్రభాతవార్త):
మండల కేంద్రంలోని అటవీశాఖ చెక్ పోస్టు వద్ద శుక్రవారం మధ్యాహ్నం పోలీసులు వాహనాలు తనిఖీలు చేస్తుండగా, భారీగా గంజాయి పట్టుకున్నట్లు ఏటూర్‌నాగారం ఏఎస్పీ మహేష్‌బాబ సాహెబ్ గితే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఎస్పీ మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా, ఎటపాక మండలంలోని గుండాల కాలనీకి చెందిన పిల్లం వీర్రాజు వయస్సు 29 తండ్రి సోమరాజు వృత్తి రిత్య పేయింటర్‌గా పని చేస్తూ నిషేధిత గంజాయిని అక్రమంగా తరలిస్తున్న క్రమంలో శుక్రవారం వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా, నింధితుడు పోలీసులను చూసి పారిపోతుండగా, నింధితుడిని అధుపులోకి తీసుకొని విచారించి తనిఖీ చేపట్టగా రూ. 4 లక్షల విలువగల 16 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని నింధితుడుని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఏఎస్పీ మహేష్ బాబా సాహెబ్ గితే తెలిపారు. గంజాయిని అక్రమంగా తరలిస్తున్న రవాణాను నిర్మూలించేందుకు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఆదేశాల మేరకు ఏటూర్‌నాగారం సర్కిల్ ప్రాంతంపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే సహించేది లేదని హెచ్చరించారు. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించడంతో పోలీసులు పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ అనుముల శ్రీనివాస్, ఎస్ఐ తాజుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రామారావు, కానిస్టేబుల్ గోపి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న జేఎంజే పాఠశాలపై చర్యలు తీసుకోవాలి




ఆలేర్లు (ప్రభాతవార్త):
ఆలేరు పట్టణంలో ఉన్నా అక్రమంగా పాఠ్యపుస్తకాలను అమ్ముతున్న జెఎంజె పాఠశాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శనివారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ గంగాధర్ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిబంధనలు పాటించకుండా పాఠ్యపుస్తకాలను విక్రయం చేస్తూ విద్యార్థులను దోపిడీ చేస్తున్న జేఎంజే స్కూల్, యాజమాన్యం మార్కెట్‌లో రూ.500 నుండి రూ.600లకు విక్రయించే పాఠ్యపుస్తకాలను సదరు యాజమాన్యం రూ.1000 అమ్ముతున్నారని అన్నారు. బీసీ కాలనీలోని మెయిర్ రోడ్డుపై అద్దె భవనంలో పాఠ్య పుస్తకాల వ్యాపారం చేస్తున్నప్పటికీ సంబంధిత విద్యాధికారులు చోద్యం చూస్తున్నారు, జిల్లా విద్యాధికారికి సమాచారం ఇచ్చినప్పటికీ వారు స్పందించకుండా స్థానిక ఎంఈఓకి సమాచారం ఇవ్వమని అన్నారు. ఆలేరు మండల విద్యాధికారి జె.కృష్ణ ఫోన్లో విషయం తెలుపగా పాఠ్యపుస్తకాలు అమ్మడం మాకు తెలియదు, అవి ఏ స్కూలుకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు మాకు తెలియదని, మేము ఏమి చేయలేము అని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారు. పాఠ్యపుస్తకాలు విద్యార్థుల యూనిఫామ్‌లు స్కూలు యాజమాన్యం విక్రయించవద్దని, విద్యార్థుల తల్లిదండ్రులు తమకు తోచిన వారి దగ్గర కొనుగోలు చేసుకునే హక్కు ఉందని చట్టం చెబుతున్నప్పటికీ విద్యాధికారుల కనుసన్నల్లోనే ఈ దోపిడి జరుగుతుందని ఎస్ఎఫ్ఐ తీవ్రంగా ఖండిస్తుందని, సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఆలేరు పట్టణంలోని ప్రైవేటు పాఠశాలల్లో స్కూల్ యూనిఫామ్‌లు, పాఠ్యపుస్తకాల పేరుతో జరుగుతున్న అక్రమాలను అరికట్టాలని, లేనియెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాల అమ్మకాలను మేమే అడుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాసుల నరేశన, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, ఆలేరు మండల ఉపాధ్యక్షుడు కాముని ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి జీవనమే సుస్థిర ఆరోగ్యం

భువనగిరి రూరల్, (ప్రభాతవార్త):
ప్రకృతిలో మమేకమై జీవనం కొనసాగించడం వల్ల మానవ ఆరోగ్యం సుస్థిరంగా ఉంటుందని డాక్టర్ రామచంద్ర అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రావి భద్రారెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఆరోగ్య సదస్సు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ.. పడించే పంటలపై విపరీతమైన క్రిమిసంహారక మందులను వాడడం వల్ల మనం తడినే ఆహార పదార్థాలు విషతుల్యమై తత్కారణంగా అనేక ఆరోగ్య సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. సభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర చైర్మన్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజా ఆరోగ్యం కొరకు ప్రకృతి వైద్యాన్ని ఒక ఉద్యమం లాగా కొనసాగించడం కోసం ఇబ్రహింపట్నంలో వినోబా గ్రామం ద్వారా నేలకొండపల్లిలో ప్రకృతి వైద్యశాలలు నడిపిస్తూ ఉచిత వైద్యాన్ని అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీ సంస్థల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మెరుగు మధు, జీజీఎఫ్ జిల్లా అధ్యక్షులు మాటూరి అశోక్, ప్రధాన కార్యదర్శి కొత్త బాలరాజు, మహిళా అధ్యక్షురాలు సురివి లావణ్య శ్రీనివాస్ గైడ్, మైనార్టీ అధ్యక్షులు ఎండి.సలావుద్దీన్, యువజన అధ్యక్షులు పులి వెంకటేష్, పోతంశెట్టి మంజుల, ఎంపీపీ నరాల నిర్మల, జడ్పీటీసీ బీరు మల్లయ్య, అప్పారావు, మచ్చ కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# బొగ్గు గనుల వేలం పాటను నిరసిస్తూ కలెక్టరేట్ ముందు ధర్నా

జిల్లాలో శ్రావణపల్లిలో ఉన్న బొగ్గు గనులను బీజేపీ ప్రభుత్వం వేలంపాటలో ప్రైవేటు రంగానికి అప్పజెప్పాలని చూస్తుందని, దీనిని వెంటనే ఆపాలని కేంద్ర సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ అన్నారు. శనివారం జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన ధర్నాలో వారు మాట్లాడుతూ.. తెలంగాణలో సింగరేణి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ అని, మన రాష్ట్రం నుండి బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాద్ కేంద్రంగా వేలంపాటను ప్రారంభించడం దారుణమని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారువవుకగా ప్రైవేట్ పరం చేయాలని బీజేపీ చూస్తుందని వారన్నారు. వీరితోపాటు రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరు బాలరాజు, దోనూరి నర్సి రెడ్డి, కల్లూరి మల్లేశం, దాసరి పాండు, జిల్లా కమిటీ సభ్యులు సిర్పంగి స్వామి, దయ్యాల నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# చట్టాలపై అవగహన సదస్సు

వెంకటాపురం(నూగూరు), జూన్29, (ప్రభాతవార్త):
మండల పరిధిలోని యాకన్నగూడెంలో స్వచ్ఛంధ సంస్థ కాఫేడ్ అద్వర్యంలో పంచాయతీరాజ్ చట్టంపై అవగహన సదస్సును శనివారం నాడు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆదివాసీ నవ నిర్మాణ సేన అధ్యక్షుడు కోర్సా నర్సింహామూర్తి హాజరైయ్యారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం ద్వారానే స్థానిక సంస్థలు ఎన్నికలు జరుగుతాయి అని గ్రామ స్థాయి అభివృద్ధిలో ఈవిధంగా ఏన్నుకోబడిన వారు క్రియాశీలక పాత్ర పోషిస్తారు అని స్థానిక సంస్థలు ఎంత బలోపేతంగా ఉంటే అది స్థాయిలో అభివృద్ధి ఉంటుంది అని గ్రామీణ స్వపరిపాలన ద్వారానే ప్రతి పంచాయతీకి నిధుల కేటాయింపుతోపాటు జనాభా దామాషా పద్దతిలో నిధులు రావడంతో స్థానిక సమస్యలపై దృష్టిసారించి వాటిని పరిష్కరించుకునే వీలు ఉంటుంది అన్నారు. అందుకే ప్రతి పౌరుడు చట్టాలపై అవగహన కలిగి ఉండి హక్కుల సాధనకై పోరాడాలన్నారు ఈకార్యక్రమంలో కాఫేడ్ మండల కోఆర్డినేటర్లు గోంది హనుమంతు, కామేష్, యానిమేటర్స్ ఇందిరా, ఉషారాణి, పద్మ, ప్రశాంత్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుభరోసపై అభిప్రాయ సేకరణ సదస్సు

వెంకటాపురం(నూగూరు), జూన్29, (ప్రభాతవార్త):
రైరుభరోస పథకంపై అత్యవసర సర్వసభ్య సమావేశంను మండల కేంద్రంలోని స్థానిక ప్రాథమిక సహకార సంఘం కార్యాలయంలో శనివారం నాడు నిర్వహించారు. ఈకార్యక్రమంలో రైతుల వద్ద నుండి వారి సలహాలను, అభిప్రాయాలను వ్యక్తపరిచారు రైతులు వ్యక్తపరిచిన అభిప్రాయాలను సొసైటీ సిబ్బంది మినిట్ బుక్‌లో నమోదు చేసుకున్నారు. ఈ అభిప్రాయ సేకరణలో రైతులు ముఖ్యంగా ఐదు నుండి పది ఏకరాలు ఉన్న రైతులకి రైతుభరోస పథకం వర్తింప చేయాలని ఎక్కువ విస్తీర్ణం కలిగిన రైతులకి నిలిపివేయాలని ఎక్కువ మంది రైతులు అభిప్రాయపడగా కొంత మంది రైతులు పరిమితి విధిచడంతోపాటు ఇచ్చే నగదును పెంపుదల చేయలన్నారు అలాగే కౌలు రైతులకి రైతుభరోస పథకం వర్తింపజేయాలని రైతులకి గిట్టుబాటు ధరలు కల్పించి పంటను కొనుగోళ్ళు చేయాలని కొందరు అభిప్రాయపడ్డారు. రైతులకి ఏకరాలంలో రెండు లక్షలు రుణమాఫీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు చిడెం మోహన్‌రావు, జిల్లా వ్యవసాయశాఖ అధికారి విజయచంద్ర, చంద్రశేఖర్, ఏఈవో శ్యామ్‌కుమార్, సిఈవో ఆర్‌వి సత్యనారయణ, తోట పూర్ణ, సుధరాణి తదితరులు పాల్గొన్నారు.

# పాల సంఘం చైర్మన్‌గా గవ్వల గంగరాజు

గుండాల (ప్రభాతవార్త):
మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామ పాల సంఘం చైర్మన్ గాగవ్వల గంగరాజును డైరెక్టర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మూడు డైరెక్టర్లు ఖాళీ కావడంతో వారి స్థానంలో డైరెక్టర్లుగా మత్యం సోమయ్య, బాకీ రామ నర్సయ్య, గవ్వల గంగరాజును ఎన్నుకున్నారు. డైరెక్టర్లందరూ కలిసి గవ్వల గంగరాజును నూతన పాల సెంటర్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చింతకింది మల్లయ్య, రమేష్, బందారు శ్రీను, మేడ రామచంద్రం, కోట్ల బిక్షం, సంపత్ రాజిరెడ్డి, పాల సెంటర్ సభ్యులు పాల్గొన్నారు.

# జీనియస్ స్కూల్‌లో గ్రీన్ డే వేడుకలు

భువనగిరి రూరల్, (ప్రభాతవార్త):
జీనియస్ హై స్కూల్‌లో శనివారం ఏర్పాటు చేసిన గ్రీన్ డే సందర్భంగా వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాలైన మొక్కలను ఇంటి వద్ద నుండి తీసుకొని వచ్చి పాఠశాల ఆవరణలో నాటారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి.స్వర్ణలత మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించాలని అన్నారు. మొక్కలు పెంచడం వల్ల కాలుష్యాన్ని నివారించవచ్చని అదేవిధంగా స్వచ్ఛమైన గాలి, నీరు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏవో జి.రవి, అకాడమిక్ ఇంచార్జ్ జయేష్ పాటిల్, పిఈటీ శ్రీకాంత్, ఎన్.రమేష్, ఉపాధ్యాయ బృందం ఎం.తులసి, స్వాతి, దీపరెడ్డి, అలివేలు మంగ, సాయిరాణి, భార్గవి, భవాని, విద్యార్థులు పాల్గొన్నారు

# ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ ప్రధాన కార్యదర్శి నవీన్‌మిట్టల్ హైదరాబాద్‌నుంచి జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్(రెవెన్యూ) అధికారులతో శనివారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లావారీగా ధరణి, సీఎం ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారం, ధరణి దరఖాస్తులు ఇప్పటి వరకు పూర్తయినవి, పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసు కుంటున్న చర్యలపై సమీక్షించారు. జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయం నుంచి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ధరణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అన్నిచర్యలు చేపడుతున్నట్లు, మండలాల వారీగా వచ్చిన ధరణి, ప్రజావాణి దరఖాస్తులు,వివిధ మాడ్యూల్స్ తదితరఅంశాలను కలెక్టర్ ప్రధాన కార్యదర్శికి వివరించారు. ఈ వీడియోకాన్ఫరెన్స్ అనంతరం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా సమావేశం నిర్వహించి ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు.



మిగతా ధరణి, ప్రజావాణి పెండింగ్ దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేసి సకాలంలో వారంలోగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎటువంటి నిర్లక్ష్యం వహించరాదని, ఈ దరఖాస్తుల ప్రక్రియలో సంబంధిత ఆధారిత డాక్యుమెంట్లను స్పష్టగా అప్‌లోడ్ చేయాలని, పెండింగ్ దరఖాస్తుల డేటా కరెక్షన్స్, కోర్టు కేసులు, సక్సెషన్, మ్యుటేషన్ తదితర మాడ్యుల్స్‌ను పరిష్కరించి వెంటనే డిస్పోజ్ చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్డీవోలు కొమురయ్య,వెంకన్న, అన్ని మండలాల తహసీల్దార్లు, ఈడీఓం దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# గౌరవంగా పదవీ విరమణ పొందడం అదృష్టం..

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి*

ప్రజల కోసం అహర్నిశలు పనిచేసి గౌరవ ప్రదంగా పదవీ విరమణ పొందడం అదృష్టమని జయశంకర్ భూపాలపల్లి ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. జిల్లా పోలీస్ శాఖలో పనిచేస్తున్న ఎస్సై సిహెచ్.ఎస్.ఎస్.ఆర్. వి ప్రసాద్ పదవీ విరమణ సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పి సత్కరించి, ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...పోలీస్ శాఖలో ఎక్కువ కాలం పనిచేసి సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ఎన్నో రకాల త్యాగాలతో పాటు కుటుంబాలకు దూరంగా ఉంటూ ప్రజలకు సేవలందించడం ఎంతో గర్వకారణమన్నారు. ప్రతి ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పదని అన్నారు. సుమారు 40 సంవత్సరాల సర్వీస్ పూర్తి చేసిన ఎస్.ఐ ప్రసాద్ సేవలను ఈ సందర్భంగా గుర్తు చేస్తూ వారి అనుభవం, సేవలు భవిష్యత్ తరాలకు ఎంతో స్ఫూర్తివంతంగా నిలుస్తాయని చెప్పారు. పదవి విరమణ అనంతరం ఏదైనా సమస్య ఉంటే నేరుగా



తనకు తెలియజేయాలని ఎస్పి గారు సూచించారు. పదవి విరమణ అనంతరం కుటుంబ సభ్యులతో ఆనందంగా వారి భావిజీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి డిఎస్పి సంపత్‌రావు, చిట్యాల సిఐ మల్లేష్, రిజర్వు ఇన్‌స్పెక్టర్లు శ్రీకాంత్, రత్నం, పోలీస్ అధికారుల సంఘం నేత యాదిరెడ్డి, ఏఎస్ఐ ప్రతాపరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ సురేష్, రిటైర్డ్ ఎస్సై ప్రసాద్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# జంగాలపల్లిలో పోలీసుల కార్డన్‌సెర్చ్

**గుడుంబా స్థావరాలపై దాడులు**

**స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ**

**పూనుగొండ్లలో నోట్‌బుక్స్ పంపిణి**

*గంగారం, జూన్ 29, ప్రభాతవార్త*



ఏజెన్సీలోని గంగారం మండలం జంగాలపల్లి గ్రామంలో శనివారం పోలీసులు కార్డన్‌సెర్చ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సుధీర్‌రాంనాథ్ కేకన్ స్వయంగా కార్డన్‌సెర్చ్‌లో పాల్గొన్నారు. సుమారు 50 మంది పోలీసులు గ్రామాన్ని చుట్టుముట్టి ప్రతి ఇంటిని అణువణువు తనిఖీ చేసారు. ఈ సందర్భంగా 500 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసి 20 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. దీనికి భాధ్యులైన ఇద్దరిపై కేసులు నమోదు చేసారు. అనంతరం గ్రామస్తులను సమావేశపరచాగా ఎస్పీ వారినుద్దేశించి మాట్లాడారు. ప్రజ లంతా గుడుంబా, గుట్కా, గంజా సేవనం వంటి వ్యసనాలకు దూరంగా ఒడాలన్నారు. దీనివల్ల ఆర్థి కంగా, ఆరోగ్యపరంగా నష్టపోవడమే కాకుండా పిల్లల భవిష్యత్తు అంధకారమయ్యే ప్రమాదం ఉందన్నారు. మహబూబాబాద్ జిల్లాను గుడుంబా రహిత జిల్లాగా తీర్చదిద్దడానికి ప్రజలందరి సహకారం, భాగస్వామ్యం ఖచ్చితంగా ఉండాలన్నారు. గుడుంబా తయారీదారులు, అమ్మకందారులు తమ పద్దతి మార్చుకోకపోతే వారిపై పిడియాక్టు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలతో మత్తు పదార్థాలు ముట్టబోమని ప్రతిజ్ఞ చేయించారు. జంగాలపల్లి గ్రామ యువకులకు వాలిబాల్ కిట్టు అందజేసారు. గ్రామంలో గుడుంబా తయారీదారులపై యువత ధృష్టి పెట్టి అలాంటిదేమైనా జరిగితే పోలీస్‌స్టేషన్‌కు సమాచారమివ్వాలని కోరారు. అనంతరం మండలంలోని పూనుగొండ్ల గ్రామాన్ని సందర్శించిన ఎస్పీ తొలుత ఆ గ్రామంలో ఉన్న పగిడిద్దరాజు ఆలయానికి వెళ్లి దరి ్శంచుకున్నారు. అనంతరం గ్రామ ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, నోటుబుక్కులు పంపిణి చేసారు. గ్రామ యువకులకు వాలీబాల్ కిట్ అందజేసారు. అనంతరం గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు బానిసలు కావద్దని, విద్యాభ్యాసంపై ధృష్టి సారించాలన్నారు. నిరుద్యోగ యువకులు పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు తగిన శిక్షణతో పాటు మెటీరియల్ అందజేసేందుకు పోలీస్‌శాఖ నుండి కృషి చేస్తామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా పాఠశాలలకు పంపించాలని కోరారు. చిన్నారులకు బిస్కెట్లు, చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ తిరుపతిరావు, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాస్, సిఐలు బాబురావు, సర్వయ్య, ఎస్ఐలు నగేష్, దిలీప్, రవికుమార్, గూడూరు సర్కిల్ పోలీస్‌సిబ్బంది, స్పెషల్‌పార్టీ పోలీసులు పాల్గొన్నారు.



# ప్రధానోపాధ్యాయుడు మనోహర్ రావు సేవలు చిరస్మరణీయం

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*చిట్యాల, జూన్ 29, ప్రభాతవార్త*

మండలంలోని జడల్‌పేట గ్రామ శివారు భీష్మనగర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు న్యాసాని మనోహర్ రావు సేవలు మరువలేనివని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మనోహర్ రావు ఉద్యోగ విరమణ కార్యక్రమం శనివారం జరిగింది. ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర సత్య నారాయణ రావు, పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డిలు హాజరై మాట్లాడారు. మనోహర్ రావు గత 26 సంవత్సరాలుగా ఉపాధ్యాయ ఉద్యోగ జీవితంలో అనేకమంది విద్యార్థులకు విద్యాబుద్దులు నేర్పి ప్రయోజకులను చేశారని గుర్తు చేశారు. ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమన్నారు. మనోహర్ రావు వృత్తి పట్ల అంకితభావం, సచ్చిలత, ఉన్న మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. వారి శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. అనంతరం మనోహర్‌రావు దంప తులను శాలువాలు, పూలమాలతో ఘనంగా సన్మానించారు. కార్య క్రమంలో పిఆర్‌టియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రేగూరి సుభాకర్ రెడ్డి, కుసునపు కిరణ్ కుమార్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఊర్మిళా రెడ్డి, మొగుళ్లపల్లి గేజిస్ట్రేట్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయ పాల్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# విధులపట్ల అంకితభావమే పదవికి వన్నె

**-జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఉద్యోగుల విధులపట్ల అంకితభావమే వారి పదవికి వన్నె తెస్తుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు అధికారులను సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో శనివారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా పదవీ విరమణ పొందుతున్న జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి ఆంజనేయరాజు, స్టాటిస్టికల్ అధికారి జితేందర్‌రెడ్డి సతీసమేతంగా హాజరుకాగావారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ రిజ్వాన్‌భాషా మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలుఅందించి ప్రజల మన్ననలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయని అన్నారు. పదవీ విరమణ ఉద్యోగానికే కానీ మనసుకు కాదన్నారు. సమాజ సేవలో పాల్గొని తరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని వారిని అభినందించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

మొదటి పేజీ తరువాత



జిల్లాలో ధరణిలో పెండింగ్‌లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని రెవెన్యూ శాఖ సిసిఎల్‌ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ అన్నారు.శనివారం హైద్రాబాద్ నుండి రెవెన్యూ శాఖ సిసిఎల్‌ఏ ఇంచార్జ్ ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ ఆయా జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మండలాల, గ్రామాల వారిగా పెండింగ్‌లో ఉన్న ధరణి ధరకాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి సమస్యలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లాలో పెండింగ్‌లో ఉన్న ధరణి సమస్యలపై వచ్చిన ధరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ సంబందిత మండలాల తహశీల్దార్లను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో రెవెన్యూ అధనపు కలెక్టర్ డేవిడ్, ఆర్డీవోలు అలివేలు, నర్సింహరావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు మెగా మహాకరుణ శాఖాహార ర్యాలీ

*భూపాలపల్లి, జూన్29, ప్రభాతవార్త*

మూగ జీవుల రక్షణ కోసం భూపాలపల్లి పట్టణంలో ఆదివారం మెగా మహా కరుణ శాఖాహార ర్యాలీ నిర్వహించటం జరుగుతుందని సింగరేణి సర్వాత్మ పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకులు శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అదే విధంగా పట్టణంలో సాయంత్రం 4 గంటలకు శివసాయి పిరమిడ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.